PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం 17-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 105 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# ఢిల్లీలో తీవ్ర పొగమంచు



### ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలో జాప్యం

దిల్లీలో తీవ్రమైన పొగమంచు కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ మూడు దేశాల పర్యటన లో జాప్యం నెలకొంది. జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల పర్యటన కు సోమవారం ఉదయం 8.30 గంటలకు ప్రధాని మోదీ బయల్దేరాల్సి ఉంది. అయితే దిల్లీ విమానాశ్రయంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో ప్రధాని విమానం ఆలస్యమయినట్లు జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. పేజి 2లో ▶

# దేవుడికి విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలా?: సుప్రీంకోర్టు



ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది . ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లో గల బాంకీ బిహారీజీ ఆలయం లో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. పేజి 2లో ▶

## గంగమ్మ నెత్తిన 'కనిపించని శత్రువు'.. భయపెడుతోన్న అమెరికా అణు డివైజ్..!



2లో

# జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోదీ



ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు

భారతీయ సంతతి భారత్-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు

భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్-జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఎ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

# హయత్‌నగర్ వద్ద రోడ్డు ప్రమాదం

ఎంబీబీఎస్ విద్యార్థిని మృతి..
తండ్రికి తీవ్రగాయాలు




హైదరాబాద్: నగరంలోని హయత్‌నగర్ పీఎస్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎంబీబీఎస్ విద్యార్థిని ఐశ్వర్య మృతిచెందారు. 2లో

# తిరుమలలో ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు



2లో

# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తా: కవిత



2లో

# విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



పవన్ తరఫున కంప్యూటర్లను అందజేసిన అధికారులు

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.
- ఆయన తన సొంత నిధులతో చిలకలూరిపేటలోని శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు మరియు అవసరమైన ఇతర ఫర్నిచర్‌ను అందించారు.
- పవన్ కల్యాణ్ తరఫున పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు ఈ సామాగ్రిని పాఠశాల యాజమాన్యానికి అందించారు.

2లో

# ఢిల్లీలో మంత్రి లోకేశ్ పర్యటన.. కేంద్రమంత్రి జయంత్ చౌదరితో భేటీ



దిల్లీ: ఏపీ మంత్రి నారా లోకేశ్ దిల్లీ పర్యటన కొనసాగుతోంది. కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్‌లతోనూ ఆయన సమావేశం కానున్నారు. విద్య, ఐటీ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై వారితో చర్చించనున్నారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.

## జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన సరికాదు: తలసాని



# గాయకుడు బాలు అందరివాడు



మన తెలుగవాడు కావడం గర్వకారణం
స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం
బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు

# నరసాపురం-చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం



# సంపాదకీయం

## దైవసన్నిధిలో నేరాలకు జగన్ వత్తాసు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం విలేఖరుల సమావేశంలో చెప్పిన మాటలు, చేసిన ఆరోపణలను బట్టి... రాష్ట్ర ప్రజలు పుట్టెడు కష్టాలలో ఉన్నారని ఎవరైనా నమ్మాల్సిందే! అంతేకాదు, గత ఎన్నికలలో కూటమి నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆయనకు 11 సీట్లే ఇచ్చి అన్యాయం చేశారన్న భావన కూడా కలుగుతుంది. 30 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలన్న తన కలలను కూటమి నాయకులు కల్లబొల్లి కబుర్లతో కల్లలు చేశారన్న ఉక్రోషం కూడా ఆయన మాటల్లో కనిపించింది. సుదీర్ఘంగా 2 గంటలా 43 నిమిషాల పాటు సాగిన విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన మాటలన్నీ నిజమా? అన్న అనుమానం కించిత్ కూడా రాకుండా ఆయన తనలోని నటనా కౌశలాన్ని ప్రదర్శించారు. గతంలో కేసీఆర్ ఒక్కరే ఇలా గంటలకొద్దీ విలేఖరుల సమావేశాలు నిర్వహించేవారు. అయితే, ఆయన మధ్య మధ్యలో పిట్ట కథలు చెబుతూ విలేఖరులకు బోర్ కొట్టకుండా ఉత్తేజపరిచేవారు. ఈ చాతుర్యం జగన్‌లో లేనందున సదరు సమావేశానికి హాజరైన విలేఖరులకు కచ్చితంగా బోర్ కొట్టి ఉంటుంది. అయినా ఆయన తాను చెప్పాలనుకున్న వాటిని చిత్ర విచిత్ర హావభావాలతో చెప్పుకొన్నారు. ఒక నార్సిసిస్టిక్ పర్సనాలిటీ నోటి వెంట వెలువడిన అసత్యాలను, అర్ధసత్యాలను పట్టించుకోవడం ఎందుకులే అనుకోకుండా కూటమి ప్రభుత్వంలోని పలువురు మంత్రులు ఆ వెంటనే స్పందించి జగన్‌రెడ్డికి బదులిచ్చారు. ఇంతవరకు జగన్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. అయితే, జగన్‌రెడ్డి తనలోని అక్కసును దాచుకోకుండా మధ్య మధ్యలో వెళ్లగక్కారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.కృష్ణయ్యను, ఆయన బంధువు గోపీనాథ్ జెట్టి అనే ఐజీ స్థాయి అధికారిని 'వాడూ వీడూ' అని సంబోధించడం ద్వారా తనలోని కక్షను ఆయన ప్రదర్శించారు. ఇదే పని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ చేసి ఉంటే బీసీ వర్గానికి చెందిన, అది కూడా యాదవ కులానికి చెందిన అధికారులను అవమానించారని నీలి మీడియా, కూలి మీడియా గగ్గోలు పెట్టి ఉండేది. గత ప్రభుత్వంలో హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా అవినీతికి పాల్పడిన ఆరోపణలపై ఒకరిద్దరు అధికారులు విచారణ ఎదుర్కొంటున్న నేపథ్యంలో... 'దళిత అధికారులపై కక్ష ఏమిటి?' అని ఇదే నీలి, కూలి మీడియా వాపోవడం చూశాం. జగన్మోహన్‌రెడ్డి తనలోని నటనా కౌశలాన్ని ఎంతలా బయటకు తీసినా మధ్య మధ్యలో తన నిజ స్వరూపాన్ని దాచుకోలేకపోతున్నారు. ఫలితంగా అవతలి వారిని ఏక వచనంతో 'వాడూ వీడూ' అనీ సంబోధిస్తుంటారు. విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన మాటలను ఎంత మంది నమ్మారో తెలియదుగానీ... విలేఖరులు మాత్రం బాధితులయ్యారు. జగన్మోహన్‌రెడ్డి ఉపన్యాసం మొదలుపెడితే ఎంత తొందరగా వదిలిపెడతారా? అని ఎదురుచూస్తానని ఆయన పార్టీకే చెందిన మాజీ మంత్రి పేర్ని నాని ఎక్కడో చెప్పినట్టు గుర్తు! సొంత పార్టీ వారే భరించలేని ఆయన ఉపన్యాసాలను విలేఖరులు నిర్బంధంగా భరించాల్సి రావడం విషాదమే!

**బొక్కలో వేయాల్సింది ఎవరిని?**

జగన్ నోటి వెంట వెలువడిన కొన్ని ఆణిముత్యాల గురించి ఇప్పుడు చర్చించుకుందాం! ఎన్నికల హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లను బొక్కలో వేయాలని జగన్‌రెడ్డి కోరుతున్నారు. నిజంగా అలా చేయవలసి వస్తే ఈ దేశంలో ఒక్క రాజకీయ నాయకుడు కూడా బయట తిరగలేరు. అందరూ జైల్లోనే ఉండాలి. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా అధికారం అనుభవించిన జగన్‌రెడ్డి కూడా అమలు చేయలేకపోయిన ఎన్నికల హామీలు ఎన్నో ఉన్నాయి. అందులో ముఖ్యమైనది మద్య నిషేధం! ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడంకోసం ప్రజలు కోరుకున్నా కోరుకోకపోయినా నోటికొచ్చిన వాగ్దానాలు చేయడం మన దేశంలోని నాయకులకు పరిపాటి అయింది. అధికారం అప్పగిస్తే స్వర్గాన్ని దివి నుంచి భువికి తీసుకు వస్తామని చెబుతారు. అందరికీ అన్నీ ఉచితంగా ఇస్తామని చెబుతారు. నిజానికి ప్రజలు అవేవీ నమ్మరు. అప్పటి పరిస్థితులను బట్టి తాము ఎవరికి ఓటు వేయాలో వారికే వేస్తారు. అధికారంలో ఉన్న పార్టీపై కోపం ఉంటే ప్రతిపక్షంలో ఉన్న పార్టీని ఎంచుకుంటారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇదే చేశారు. జగన్‌రెడ్డి పాలనలో దిమ్మ తిరిగి బొమ్మ కనపడటంతో 164 సీట్లలో కూటమిని గెలిపించి, జగన్‌రెడ్డికి 11 సీట్లే ఇచ్చారు. ప్రజల తీర్పు ఈ విధంగా ఉండబోతోందని చంద్రబాబుగానీ, జగన్‌రెడ్డిగానీ ఊహించలేదు. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఆరాటంతో ప్రజలు కోరుకోకపోయినా చంద్రబాబు అనవసర వాగ్దానాలు చేశారు. అయితే ప్రజలు వాటిని నమ్మి ఆయన పార్టీకి ఓట్లు వేయలేదు. 2019 ఎన్నికల్లో నమ్మి అధికారం కట్టబెడితే జగన్‌రెడ్డి అరాచకంగా పాలించారన్న కోపంతోనే ప్రజలు కూటమికి కనీవినీ ఎరుగని మెజారిటీ ఇచ్చారు. ఈ వాస్తవాన్ని విస్మరించి, హామీలు అమలుచేయనందుకు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను బొక్కలో వేయాలని జగన్‌రెడ్డి కోరుకోవడం విడ్డూరంగా ఉంది. అవినీతి ఆరోపణలపై కొంత కాలం జైలు జీవితం గడిపిన జగన్‌రెడ్డి తనవలే మిగతా నాయకులు కూడా జైలు జీవితం గడపాలని కోరుకుంటున్నట్టు ఉంది. అందుకే కాబోలు, తాను అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబును తాడూ బొంగరం లేని స్కిల్ కేసులో జైల్లో పెట్టించారు. హామీలు

## జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన సరికాదు: తలసాని

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన ముసాయిదాపై భారత రాష్ట్ర సమితి అభ్యంతరాలు వ్యక్తం చేసింది. కొత్త డివిజన్ల ఏర్పాటు, వార్డుల విభజన ముసాయిదాలో లోపాలు ఉన్నాయంటూ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో పలువురు పార్టీ నేతలు జీహెచ్ఎంసీ కార్యాలయానికి వెళ్లి.. కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. డివిజన్ల పునర్విభజనలో తప్పిదాలను సరి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తలసాని మీడియాతో మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజన గందరగోళంగా చేశారని విమర్శించారు. డివిజన్ల పునర్విభజనలో తొందరపాటు ఎందుకని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా డివిజన్లు విభజించడం తప్పు అని అన్నారు.

## నరసాపురం-చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

నరసాపురం: నరసాపురం- చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. నరసాపురం స్టేషన్ నుంచి కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ జెండా ఊపి రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు, బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి, ఇతర అధికారులు పాల్గొన్నారు. చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ నరసాపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయలుదేరే 'వందేభారత్' రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల మీదుగా విజయవాడకు 11.40కి చేరుతోంది. ఇకపై ఈ రైలు గుడివాడ, భీమవరం మీదుగా నరసాపురం వరకు సర్వీసులందించనుంది.

## తిరుమలలో ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు

మొదటి పేజీ తరువాయి

**సౌకర్యాలపై భక్తులతో ఆరా**

తిరుమల, తిరుమలలో టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు చేశారు. సామాన్యభక్తులు ఉచిత వసతి పొందే పీఏసిలలో ఛైర్మన్ తనిఖీలు చేశారు. లాకర్లు, కళ్యాణకట్ట, భోజనశాలలో క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. సౌకర్యాలపై భక్తుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో త్వరలో మరింత అత్యాధునిక సౌకర్యాలతో టీటీడీ పీఏసిలను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వైకుంఠద్వార దర్శనాలకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయని తెలిపారు. మొదటి మూడురోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకన్లు కేటాయించామని పేర్కొన్నారు. మిగతా 7 రోజులు సామాన్యభక్తులు ఎలాంటి టోకన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాల పై ప్రత్యేక దృష్టి పెట్టమని తెలిపారు. రేపు 50 అజెండా అంశాలపై పాలకమండలి సమావేశం జరగనుందని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాలలో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తానని అన్నారు. ఇటీవల 9 కోట్ల రూపాయలు దాత విరాళంగా అందజేశారని తెలిపారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో టీటీడీ స్వయంగా దివ్యవృక్షాల పెంచాలను భావిస్తుందని, పలమనేరులోని టీటీడీ గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించామని తెలిపారు. దివ్యవృక్షాల ప్రాజెక్టు పై రేపు జరగబోయే పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. ఏడు నెలలకు అవసరాలకు సరిపడా బ్లేడులను ప్రముఖ బ్లేడు తయారీ సంస్థ 17వ తేదీ విరాళంగా అందజేయనున్నారని తెలిపారు.

## హయత్‌నగర్ వద్ద రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ కాలనీ వద్ద తన తండ్రి పాండుతో కలిసి రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన కారు వారిని ఢీకొట్టింది. తీవ్రగాయాలపాలైన ఐశ్వర్య, పాండును ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఐశ్వర్య మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం పాండును వేరే ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఐశ్వర్య మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

## విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి



చిలకలూరిపేట: విద్యార్థులకు ఇచ్చిన మాటను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. సొంత నిధులతో చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు, అవసరమైన ఇతర ఫర్నిచర్‌ను అందించారు. పవన్ తరఫున పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాఠశాల యాజమాన్యానికి కంప్యూటర్లు, పుస్తకాలను అందజేశారు. ఈ నెల 5న జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాఠశాలకు కంప్యూటర్లు, గ్రంథాలయానికి పుస్తకాలు ఇస్తానని పవన్ మాట ఇచ్చారు. పది రోజుల్లోనే ఆ మాటను నిలబెట్టుకున్నారు. దీనిపై విద్యార్థులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## గాయకుడు బాలు అందరివాడు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ (÷ాఖ అఠజీసజీని) గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతోపాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

## ఢిల్లీలో తీవ్ర పొగమంచు

మొదటి పేజీ తరువాయి

పలు విమాన సర్వీసుల్లో అంతరాయం..

మరోవైపు పొగమంచు కారణంగా ఢిల్లీ విమానాశ్రయం నుంచి వెళ్లే పలు విమాన సర్వీసుల్లో ఆలస్యం నెలకొన్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇండిగో, ఎయిరిండియా వంటి పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీలు జారీ చేశాయి. విమానాశ్రయంలో దృశ్యగోచరత తగ్గడం వల్ల పలు విమానాలు రద్దు కాగా.. మరికొన్ని ఆలస్యమయ్యాయని తెలిపాయి. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవడం కోసం తమ వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని ప్రయాణికులకు సూచించాయి. ఆలస్యం వల్ల కలిగిన అసౌకర్యానికి ప్రయాణికులకు క్షమాపణలు తెలిపాయి. ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చడానికి చర్యలు తీసుకుంటున్నామన్నాయి.

## దేవుడికి విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలా?: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

దేవుని విశ్రాంతి వేళల్లో ప్రత్యేక పూజలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకే బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

**సామాన్యులకు 'న్యాయం' భారం కారాదు**

దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఆచారం ప్రకారం వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది. ఈ కేసు విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.ఆలయ నిర్వహణ కమిటీ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

## గంగమ్మ నెత్తిన 'కనిపించని శత్రువు'.. భయపెడుతోన్న అమెరికా అణు డివైజ్..!

మొదటి పేజీ తరువాయి

హిమాలయ శిఖరంపై కొన్ని దశాబ్దాల క్రితం సమాధైన ఓ 'అణు రహస్యం' మళ్లీ భయాన్ని రేకెత్తిస్తోంది. నందా దేవి పర్వత శిఖరాన 60 ఏళ్ల క్రితం వదిలేసి వెళ్లిపోయిన అణు ధార్మిక పరికరం.. గంగా నది కి ముప్పుగా మారింది. దీనిపై భాజపా ఎంపీ నిషికాంత్ దూబే చేసిన పోస్ట్‌తో ఈ విషయం తెరపైకి వచ్చింది. ఇంతకీ ఏంటా రహస్యం ? ఎందుకీ ఆందోళన..?

**చైనాపై నిఘా కోసం..**

1960ల్లో ప్రచ్ఛన్న యుద్ధం సమయంలో చైనా ప్రారంభించిన అణు కార్యక్రమంపై పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో డ్రాగన్‌పై నిఘా పెట్టేందుకు అమెరికా సీఐఏ, భారత ఇంటెలిజెన్స్ బ్యూరో ఓ కోవర్ట్ మిషన్‌ను చేపట్టాయి. అందులో భాగంగా భారత్‌లో రెండో అత్యంత ఎత్తయిన నందా దేవి శిఖరంపై అణు ధార్మికత కలిగిన వినికిడి పరికరాన్ని అమర్చేందుకు ప్రయత్నాలు చేశాయి. ఈ పరికరం రేడియోఐసోటోప్ థర్మోఎలక్ట్రిక్ జనరేటర్ ఆధారంగా పనిచేస్తుంది. దీనికి కిలోల కొద్దీ ప్లూటోనియం అవసరం. సరిహద్దు వెంబడి చైనా క్షిపణి, అణు పరీక్షలపై నిఘా ఉంచే సెన్సార్లకు ఇది శక్తినిస్తుంది.

ఈ పరికరాన్ని నందాదేవి శిఖరంపైకి తీసుకెళ్లేందుకు భారత నేవీ అధికారి మన్మోహన్ సింగ్ కోహ్లీ నేతృత్వంలోని బృందం.. అమెరికా బృందంతో కలిసి పనిచేసింది. వీరంతా కలిసి ఈ శిఖరం నాలుగో క్యాంప్ వరకు ఆర్‌టీజీ జనరేటర్, ఆంటెనా, ఏడు ప్లూటోనియం క్యాప్సుల్స్, రెండు ట్రాన్స్‌రిసీవర్ సెట్లను తీసుకెళ్లారు. అక్కడి నుంచి షేర్పాల సాయంతో శిఖరంపైకి తీసుకెళ్లాలనుకున్నారు. అయితే, మంచు తుపాను కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో నాలుగో క్యాంప్ వద్ద పరికరాలను ఉంచి నాడు ఈ బృందాలు వెనుదిరిగాయి. ఆ మరుసటి ఏడాది భారత బృందం తిరిగి అక్కడకు వెళ్లి చూడగా.. ఆ పరికరం కన్పించలేదు. మంచు తుపానులో అది కొట్టుకుపోయి ఉండటమో లేదా మంచులో కూరుకుపోయి ఉంటుందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ శిఖర ప్రాంతంలో న్యూట్రాన్ డిటెక్టర్లతో గాలించినా.. ప్లూటోనియం జాడ దొరకలేదు. అప్పటి నుంచి ఈ డివైజ్ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ పరికరంలోని ప్లూటోనియం పీయూ-239.. నాగసాకిపై ప్రయోగించిన అణుబాంబులో ఉపయోగించిన ప్లూటోనియంలో మూడోవంతుకు సమానమని చెబుతారు.

**ఏంటీ ఆర్‌టీజీ..**

రేడియోఐసోటోప్ థర్మోఎలక్ట్రిక్ జనరేటర్ అనేది రేడియోధార్మిక పదార్థం నుంచి వెలువడే వేడిని ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే పరికరం. దీన్ని సాధారణంగా అంతరిక్ష ప్రయోగాలు లేదా సోలార్ పవర్ పనిచేయని మారుమూల ప్రాంతాల్లో విద్యుత్ ఉత్పత్తికి వినియోగిస్తారు. ఇది చాలా శక్తిమంతమైనది. కొన్ని దశాబ్దాల పాటు విద్యుత్‌ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంటుంది. అయితే, ఇది అణు బాంబు తరహాలో పేలేది కాదు. అయితే, ఒకవేళ ఈ పరికరం దెబ్బతింటే మాత్రం.. దాని నుంచి వెలువడే రేడియేషన్ చాలా ప్రమాదకరంగా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

గత కొన్నేళ్లుగా అమెరికా, భారత్ సెర్చ్ బృందాలు ఈ పరికరం కోసం గాలిస్తున్నప్పటికీ.. ఆ ప్రయత్నాలు ఫలించలేదు. దానికి ఏమైందనే విషయంపైనా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంతవరకూ ఎలాంటి స్పష్టత రాలేదు. ఈ పరికరం హార్డ్‌వేర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని ఉంటారనే ప్రచారం కూడా ఉంది. అయితే, ఇప్పటికీ నందా దేవి శిఖరంపై మంచులో కూరుకుపోయి ఉంటుందనే అనుమానాలే ఎక్కువగా ఉన్నాయి. 1978లో భారత అటామిక్ ఎనర్జీ కమిషన్ దీనికి సంబంధించి ఓ నివేదిక ఇచ్చింది. స్థానిక నదీ జలాల్లో ప్లూటోనియం కలిసినట్లు ఆనవాళ్లు లేవని అందులో పేర్కొంది. అయితే, ఆ పరికరం కచ్చితంగా ఏ ప్రాంతంలో ఉందనే విషయాన్ని మాత్రం అందులో ప్రస్తావించలేదు.

**గంగమ్మ పుట్టినింట అణు భయం..**

నందా దేవి హిమనీనదాల నుంచే రిషి గంగా, ధౌలీగంగా నదులు జన్మిస్థాయి. ఈ రెండూ అలకనంద, భాగీరథిలో కలుస్తాయి. అనంతరం గంగా నదిగా వ్యవహరిస్తాం. ఈ నదీ జలాలు మన దేశంలో కోట్లాది మందికి జీవనాధారం. విశ్లేషకుల అంచనాలు నిజమై.. ప్రస్తుతం ఆర్‌టీజీ పరికరం మంచు ఫలకల కింద చాలా లోతులో సమాధి అయి ఉంటే.. దాని వల్ల తక్షణమే ముప్పు కలిగే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. కానీ, కాలక్రమేణా ఆ పరికరం దెబ్బతిని.. అందులోని రేడియోధార్మిక పదార్థాలు వాతావరణంలో కలిస్తే మాత్రం.. నదీజలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. ఇందుకు చాలా తక్కువ అవకాశం ఉన్నప్పటికీ.. అది జరిగితే మాత్రం ప్రభావం తీవ్రంగా ఉంటుందని పర్యావరణవేత్తలు అంచనా వేస్తున్నారు. హిమనీనదాలు కరుగుతుండటం, వరదల వంటి విపత్తులు, పర్యావరణపరంగా సున్నితంగా ఉండే ప్రాంతాల్లో సైనిక, అణు కార్యకలాపాలు పెరగడం వంటి అంశాలు.. ఈ 'అణు

# ఈ బండి మీదనే అప్పడాలు,కురుకురేలు అమ్ముకుంటా....ఆదుకోండి

- బండి ఉంది నాకు నీడ లేదు,
- టాప్ అలాగే సైడ్ జాలి ఫిట్టింగ్ ఉంటే వ్యాపారం మొదలు పెడతా,
- ఆదుకుంటే జీవితాంతం రుణపడి ఉంటా.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

అమ్మ లేదు నాన్న లేదు పైసలు లేవు పని లేదు చివరకు నా కాళ్లకు చలనమే లేదు. ఎలా ? నాకు నేనెలా బ్రతకాలి? ఏమి చేసుకొని బ్రతకాలి? ఎవరైనా కాస్తంత సహాయం చేసిన నాకున్న ఈ మూడు చక్రాల బండి మీదనే అప్పడాలు,కురుకురేలు,మసాలాలు అమ్ముకొని సంపాదించుకుంటానంటూ చేతులు జోడించి ఆదుకోండి సారు....అంటూ దాతల కోసం ఎదురుచూస్తున్నాడు చేర్యాలలోని కొత్త బస్టాండ్ దగ్గర ఆగిఉన్న ఓ దివ్యంగుడు.సిద్దిపేట జిల్లా దూల్మిట్ట గ్రామానికి చెందిన తమ్మడి రాజు(24),తండ్రి గురుపాదం.చిన్న వయసులోనే తల్లి,ఊహ వచ్చాక తండ్రి చనిపోయారు.తోబుట్టువులు అన్న,ఇద్దరు అక్కలు.అన్న పెళ్లి చేసుకొని,ఉన్న ఒక్క ఇల్లును అన్ననే తీసుకొని నన్ను వదిలేశాడు. ఇద్దరు అక్కలకు పెళ్లిళ్లు కాగా పెద్ద అక్క బావతో కలిసి దూల్మిట్టలోనే నాకోసం ఓ ఇంటిని కిరాయికి తీసుకొని నన్ను చూసుకుంటూ ఇక్కడే ఉంటున్నారు.నాకు వచ్చే పెన్షన్ ఎటు సరిపోవటం లేదు.ఇటీవలే ఈ మూడు చక్రాల బ్యాటరీ ట్రై సైకిల్ ను హైదరాబాద్ లోనీ అలీమ్ కో సంస్థ ద్వారా తీసుకున్నాను.ఇప్పుడు ఈ బండి ఉన్నా కానీ పైన నీడ,సైడుకు జాలిలు లేక వాడుకలోకి ఎలా తీసుకోవాలో తోచటం లేదు.ఈ బండిలోనే ఏదైనా వ్యాపారం చేసుకుని బ్రతుకుదామని ఎంతో ఆరాటం ఉంది కానీ పైసలు లేక పైన టాప్ అలాగే పక్కన జాలి ఫిట్టింగ్ చేయించుకోలేక వ్యాపారం చేయక ఆగిపోయాను.ఆ రెండు ఫిట్టింగ్ లు నా బండికి అయితే నేను నా పొట్ట కూటికి అప్పడాలు,మసాలాప్యాకెట్లు,కురుకురేలు అమ్ముకుంటూ బిజినెస్ చేస్తూ రూపాయి రూపాయి పోగు చేసుకుంటూ ఎవరి మీద ఆధారపడకుండా,అక్కకు అధికభారం కాకుండా నా సంపాదనతో నేను బ్రతుకుతానని,అందుకు ఎవరైనా దాతలు పెద్దమనసు చేసుకొని నా బండి



ఫిట్టింగ్ కు,అమ్ముకునే వస్తువులకు నాకు కాస్తంత డబ్బులు సహాయం చేసి నన్ను ఆదుకొని నా జీవితాన్ని నిలబెట్టండని,వారికి నేను జీవితాంతం రుణపడి ఉంటానని రెండు చేతులతో వేడుకుంటున్నాడు.ఫోన్ నెంబర్ 8367625607.

# మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్.



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా హైదరాబాద్ లోని తమ నివాసపరిధిలో మొక్కలు నాటిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రెండు సంవత్సరాలు అయినా రెండు మొక్కలు నాటని పరిస్థితి అన్నారు. హరితహారం పేరుతో కెసిఆర్ నిరంతరం తెలంగాణ లో గ్రీనరి పెరిగే దిశగా నిరంతరం కృషి చేసి రాష్టంలో గ్రీనరి శాతం పెంచి గ్రీన్ తెలంగాణ గా తీర్చి దిద్దారు అన్నారు. అయన అడుగుజాడల్లో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పేరుతో ప్రతీ ఒక్కరిని మమేకం చేసి కొట్లాది మొక్కలు నాటి తన వంతు పాత్ర తను పోషించడం గొప్ప విషయం అన్నారు. ప్రతీ ఒక్కరికి మొక్కలు నాటవలసిన భాధ్యత ఉండాలి అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టిన సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, కడారి స్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారుల పనికి అటంకం కలిగిస్తే కేసులు.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



ఎన్నికల నియమావళి నిబంధనలకు విరుద్ధంగా విజయోత్సవ ప్రక్రియలో పటాకులు కాల్చడం, విజయం సాధించిన తర్వాత అనుమతి లేని ర్యాలీలు నిర్వహించడం, ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారుల పనికి ఆటంకం కలిగిస్తే కేసులు నమోదు చేయబడుతుంది. 1. మొదటి దశ ఎన్నికల రోజున ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 20 కేసులు నమోదు చేయబడినవి. 2. రెండవ దశ ఎన్నికల రోజున ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 13 కేసులు నమోదు చేయబడినవి. 1 జిల్లాలో మూడవ దశ ఎన్నికలు జరుగుతున్న మండలంలో 163 సెక్షన్ అమలులో ఉన్నందున, ఒకే చోట ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడడానికి అనుమతి లేదు. 2. విజయం సాధించిన తర్వాత ఎటువంటి ర్యాలీలు లేదా ఊరేగింపులకు అనుమతి లేదు. 3. ఎవరైనా సరే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘిస్తే, వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుంది.

# జాతి వైరం మరచి తల్లి ప్రేమను పంచుతున్న "కోతి"

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరులో గత ఐదు రోజులుగా కోతి పిల్లిపిల్లను ఎత్తుకొని బిడ్డలా హత్తుకొని ఇండ్ల చుట్టూ తిరుగుతూ తల్లి ప్రేమను పంచుతుంది. సహజంగా కోతులు పిల్లులను చూస్తే దాడి చేసేందుకు సిద్ధంగా ఉంటాయి. పిల్లి పిల్ల ఆకలి పరిస్థితి ఏమో గాని.. కానీ ఇక్కడ మాత్రం కోతి తన బిడ్డలా చంకన వేసుకొని తిరుగుతుంటే గ్రామస్తులంతా తల్లి ప్రేమ అంటే ఇదేనేమో అనుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు చూసైనా సమాజంలో కొంతవరకైనా మార్పు వస్తుందేమో..! నని ఈ వింత సంఘటన చూసిన ప్రజలుచర్చించుకుంటున్నారు.

# అబాకస్ వేదిక్ మ్యాథ్స్ తో విద్యార్థుల్లో నైపుణ్యం..

- విశ్వం అబాకస్ వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి పోటీలు..



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 16 పుల్ల సాగర్ సిద్దిపేట రూరల్ రిపోర్టర్**

అబాకస్ మరియు వేదిక్ మ్యాచ్ ద్వారా గణితశాస్త్రంలో విద్యార్థులు ప్రావీణ్యం సాధించడం జరుగుతుందని విశ్వం ఎడ్యుకేషనల్ రీజినల్ హెడ్ వినాయక్ అన్నారు. మంగళవారం సిద్దిపేటలో విశ్వం ఎడ్యుకేషనల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అబాకస్ వేదిక్ మ్యాస్ జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నుంచి 30 పాఠశాలలకు సంబంధించి 650 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రథమ ద్వితీయ బహుమతుల్లో గెలుపొందిన 26 మంది విజేతలకు బహుమతులను అందజేశారు. విజేతలు గా నిల్చినవారికి జనవరిలో జరిగే స్టేట్ లెవెల్ పరీక్షలలో పాల్గొంటారని వినాయక్ తెలిపారు. కార్యక్రమంలో మోటివేషన్ స్పీకర్ శ్రీహరి, విశ్వం టీం సభ్యులు మహేష్, వేణు, సాగర్, సురేందర్, సూరజ్ కిషోర్ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ సారి ఎల్లుపల్లి సర్పంచిగా గెలుపొందిన పూల బాలకృష్ణారెడ్డి

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 16 సిద్దిపేట బ్యూరో ఇంచార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి**



మంచి తనానినికి మారుపేరు బాలకృష్ణ రెడ్డి నిరుపేదలకు సహాయం చేయడం మరియు గ్రామ సమస్యలు తీర్చుట అంగన్వాడీ సెంటర్ నిర్వహణ స్కూల్ విద్యార్థుల చదువు పై ప్రత్యేక శ్రద్ధ అర్హులైన వారికి ఆసరా పింఛన్లు ఇప్పించడం బాలకృష్ణ రెడ్డి ప్రత్యేకత ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మరో సారి ప్రజలు ఆశీస్సులు ఇవ్వడం జరిగింది.

# అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమైన ధనుర్మాసం.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల పట్టణం లోని అతి పురాతన ఆలయం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం లో ధనుర్మాసం..శ్రీ వ్రతం గో దా దేవి ఆండాళ్ పండుగ అశేష భక్తుల పూజాదికాలతో మధ్యాహ్నం వైభవంగా ప్రారంభం అయింది..ప్రధాన అర్చకులు శే శా చార్యులు ..రాజు స్వామీ లు ఉదయం ప్రభాత సేవ పంచామృత అభిషేకం గో దా తిరుప్పావై పాశురము గో దా అష్టోత్తరం గోత్ర నామార్చన మొదలైన వైదిక కార్యక్రమాలతో రాజు స్వామీ ప్రవచన రూపంలో భక్తులకు పాశురం వివరించడం జరిగింది.30 వ తేదీ నాడు ముక్కోటి ఉత్తర ద్వారా దర్శనం 7oటుందని భక్తులు స్వామిని దర్శించుకు నీ తరించాలని అర్చకులు అన్నారు.నెల రోజులు కొనసాగే. ప్రారంభ కార్యక్రమంలో సరోజని పద్మ లక్ష్మి అనూరాధ విష్ణు చారి నాగలక్ష్మి కళావతి ధనలక్ష్మి హా రిన ఆండాళ్ సరస్వతి భార్గవి సని త మొదలైన సుమారు 160 మంది భక్తులు పాల్గొన్నారు.

# రేపే మూడో విడత పంచాయతీ ఎన్నికలకు పోలింగ్!

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 16 హైదరాబాద్**



గ్రామపంచాయతీ ఎన్నికల పోరు ఆఖరి అంకానికి చేరుకుంది, జిల్లాలో రెండు విడుతల్లో 11 పంచాయతీ లు ఏకగ్రీవం కాగా 131 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి మూడో విడతలో మొత్తం 68 పంచాయతీ లకు 1 ఏకగ్రీవం కాగా 67 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు బుధవారం జరగనున్నాయి,
మూడో విడత ఎన్నికలకు సంబంధించి మొత్తం 4,157 గ్రామ పంచాయతీ లకు నోటిఫికేషన్ వెలువడింది, 11 సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు, 394 సర్పంచ్ పదవులు ఏకగ్రీవమయ్యాయి, మిగిలిన 3,752, సర్పంచ్ పదవులకు 12,640 మంది బరిలో ఉన్నారు. 36,434 వార్డులకు గాను 7,916 వార్డు సభ్యులు ఏకగ్రీవం కాగా..మిగిలిన 28,406, వార్డులకు75,283 మంది పోటీ పడుతున్నా రు.ఈ నేపథ్యంలో మూడో విడత ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి తొలి మలి విడతల్లో కొన్నిచోట్ల పోటాపోటీగా తలపడిన మరికొన్నిచోట్ల ఆ నైతిక పొత్తులతో ఫలితాలు వెలుపడ్డాయి, అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు ఈ ఎన్నికల్లో విజయం సాధించి హస్తం హవా ను చాటారు. రెండో స్థానంలో బిఆర్ఎస్, ఉండగా బిజెపి, రెబెల్స్, మూడో స్థానంలో ఉన్నారు. కాగా...మూడో విడత ఎన్నికల్లో ఎవరికి ఎన్ని స్థానాలు దక్కుతయా నేది ఆసక్తికరంగా మారింది.

# గతంలో చేసిన గ్రామ అభివృద్ధిని చూసి

- సర్పంచ్ అభ్యర్థిగా సరస్వతి గెలిపించండి



బ0దనకల్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో మాజీ సర్పంచిగా నేన జెల్ల వెంకటి స్వామి అను నేను ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాను గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్న సరస్వతి సతీమణి మీ యొక్క ఆశీర్వాదంతో గెలిపించాలని కోరుచున్నాను.ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ గతంలో మన గ్రామానికి ఎన్నో సేవలు చేసినారు. ఇప్పుడు మరోసారి అవకాశం ఇవ్వాలని మీ ముందుకు వచ్చాము కావున మీరు నాకు భారీ మెజార్టీతో కత్తెర గుర్తుకే ఓటు వేసి గెలిపించగలరని కూర్చున్నాను. మన గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిద్దాం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం చెప్పుకుంటూపోతే శ్మశానవాటిక, బోర్లు బావులు, గ్రామ వీధుల్లో సిసిరోడ్లు, మెయిన్ రోడ్ బస్టాండ్ వరకు సుమారుగా150 పైచిలుకు విద్యుత్ స్తంభాలు, ముస్లింలకు కబ్రస్థాన్, విద్యను అభ్యసించడానికి అదనపు గదులు, ప్రహరీ గోడ, పల్లె దవాఖాన, రేగుల చెరువులో కాంక్రీట్ గాజులు, వ్యవసాయ ఎరువుల గిడ్డంగిగోదాం, పెద్దట్యాంక్ లు, మినీ ట్యాంక్ లు, బంజేరుపల్లి, ఇబ్రహీంపూర్, మొత్రాపూర్ అన్ని కనెక్టింగ్ రోడ్లు, రోడ్లకు ఇరువైపుల చెట్లు, ఊరిలో రోడ్డుకి పక్కన మోరీలు, అనేకమంది నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఊరి చెరువు దగ్గర మత్తడి, విశ్రాంతిపార్కు మరియు చెరువు కట్టకు మెట్లు, ప్రతి సంవత్సరం స్టూడెంట్స్ కి ఎగ్జామ్ కిట్లు, హై స్కూల్ కి మరియు ప్రైమరీ స్కూల్ కి రెండు వంటగదుల నిర్మాణం ఇంకా మరెన్నో ఉన్నాయని తెలిపారు. గతంలో చేసిన అభివృద్ధి పనులను పరిశీలనచేసి మీ అమూల్యమైన ఓటు ద్వారా కత్తెర గుర్తుకు ఓటువేసి నన్ను గెలిపిస్తారని కోరుకుంటూ నాగ్రామ ప్రజలను పేరుపేరునా విన్నవించుకుంటున్నానని తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ పోతుల రమేష్

**మేకార్తి దినపత్రిక నవంబర్16 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్**



నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో దండు బాలయ్య (58)అనారోగ్యంతో మరణించడం జరిగింది. బాలయ్య కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ పోతుల రమేష్ పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.ఉప సర్పంచ్ గుండెల్ని రాజు, వార్డ్ మెంబర్స్ పోతుల శ్రీనివాస్, మెరుగు రాజు, దండు ప్రభాకర్, దబ్బెటి ఆంజనేయులు, కొట్టే ఎల్లేష్, పోతుల బిక్షపతి పోతుల చంద్రం బొంగురం రాజు మొగుళ్ల జయపాల్ కూడా వెళ్లారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** తల్లాడ మండలం రెడ్డిగూడెం (కొడవటిమెట్ట) గ్రామంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేశారు.గ్రామ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలోనే సుసాధ్యమని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ మరియు సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోదుగు నాగేశ్వరావు గారితో పాటు వార్డు సభ్యులను కూడా మీ అమూల్యమైన ఓటును వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యకర్తలు మరియు యువత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్నా ఎన్నికల ప్రచారాలు

**- అమ్రాబాద్ మండలం,మాచారం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో బిఅర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లికంటి సుధాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉడుతనూరి లక్ష్మీ గారి గెలుపుకై ప్రచారంలో భాగంగా ముందుగా తనకు ఓటు హక్కును కల్పించిన డాక్టర్ బిఅర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాచారం లో ఇంటింటి ప్రచారం మొదలు పెట్టింది.



గ్రామస్తులకు కత్తెర???? గుర్తుపై మీ అమూల్యమైన ఓటువేసి గెలిపించగలరని కోరారు. ఇన్ని రోజుల తర్వాత తనకు గ్రామానికి సేవా చేసే అవకాశం వచ్చిందని తనకు ఓటు వేసి గెలిపిస్తే ఊరిలో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు పాటు పడుతానని అదేవిధంగా కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేసిన అనేక రకాల పథకాల గురించి వివరించారు. తనను గెలిపిస్తే గ్రామ సర్పంచిగా కాకుండా ఇంటి ఆడబిడ్డగా ఒక సేవకురాలిగా స్వార్థం లేకుండా యువత చేతుల్లోనే అభివృద్ధి ఉందని నిరూపించి చూపిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,బిఅర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెదిరింపులకు గురి చేస్తున్నా కాంగ్రెస్ నాయకులు

**- ఓటమి భయం తో దాడులు**



**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట (బ్రహ్మగిరి) లో స్థానిక ఎన్నికల ప్రచారం ముగిసే రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఅర్ఎస్ పార్టీ వార్డు సభ్యులకు వార్నింగ్ ఇచ్చారు అని అన్నారు వివరాలలోకి వెళ్తే దోమలపెంట గ్రామ పంచాయతీ నుండి బిఅర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నా వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మీరు నామినేషన్ల ఉపసంహరణ చేసుకోమంటే చేసుకోలేదు. రేపు వచ్చేది మా కాంగ్రెస్ ప్రభుత్వమే అప్పుడు మీ ఇంట్లో ఉన్న వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పథకాలు ( ఆసరా పెన్షన్ మరియు కల్యాణ లక్ష్మి నీటి వసతి లాంటివి ) మీకు రానివ్వకుండా చేస్తామని ఎందుకంటే మీరు గెలిచిన పైన ఉన్నది మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, మేము ఏమి అనుకుంటే అది జరుగుతుంది అని బిఅర్ఎస్ నాయకులు బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో తాజా మాజీ ఉప సర్పంచ్ కటకం మహేష్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ నాయకులు అతని పై దాడి చేశారని మీడియా ప్రతినిధులతో చెప్పారు.ఎన్నికల సమయంలో తనకు కాంగ్రెస్ నాయకులు అయినా మర్యాద శివారెడ్డి, బెజ్జం మల్లికార్జునరావు తో ప్రాణ భయం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అని ముఖ్యంగా నైట్ డ్యూటీ లో ఉన్న సుక్యా (కానిస్టేబుల్) నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే అతనిని విధుల నుండి తొలగించాలని బంజారా ఆడబిడ్డలు డిమాండ్ చేశారు.

# దేశ భద్రతకు ముప్పు

**- అణుశక్తి రంగం ప్రయివేటీకరణ బిల్లుపై ప్రతిపక్షాల ఆగ్రహం**
**- ఉన్నత విద్యను నియంత్రించే బిల్లునూ వ్యతిరేకించిన విపక్షాలు**
**- జెపిసికి పంపాలని డిమాండ్.. దిగొచ్చిన కేంద్రం**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 16**
ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో రెండు కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో ఒకటి అణుశక్తి రంగం ప్రయివేటీకరణ బిల్లు, ఉన్నత విద్యను నియంత్రించే బిల్లు ఉన్నాయి. ఈ రెండు బిల్లులను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దేశ భద్రతపై ఆందోళనను వ్యక్తం చేశాయి. అంతేకాకుండా విస్తృత పరిశీలన కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపాలని డిమాండ్ చేశాయి. దీంతో ప్రభుత్వం దిగొచ్చింది. ఈ రెండు బిల్లులను జెపిసికి పంపింది. సోమవారం పార్లమెంట్ ఉభయ సభలు ప్రారంభం కాగానే గందరగోళం నడుమ నిమిషాల్లోనే వాయిదా పడ్డాయి. లోక్‌సభ రెండు సార్లు వాయిదా పడి, మధ్యాహ్నం రెండు గంటలకు తిరిగి ప్రారంభమైంది. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ పౌర అణుశక్తి రంగాన్ని ప్రయివేటీకరించే, 'సస్టైనబుల్ హార్నెస్సింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా' బిల్లు (శాంతి బిల్లు)ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దీన్ని సెలక్ట్ కమిటీకి లేదా జెపిసికి పంపాలని డిమాండ్ చేశాయి. దీంతో ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో ఈ బిల్లును జెపిసికి పంపింది. అనంతరం కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ యుజిసి, ఏఐసిటి, ఎన్‌సిటిఇ వంటి సంస్థలను రద్దు చేసి వాటి స్థానంలో ఒకే కమిషన్‌ను నియమించే వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ (విబిఎస్ఏ) బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ఎంపి మనీశ్ తివారీ, టిఎంసి ఎంపి సౌగత రారు, సిపిఎం ఎంపి రాధాకృష్ణన్ వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లును వ్యతిరేకించారు."వారు (పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ) బిల్లును అధ్యయనం చేయడానికి మాకు అవకాశం ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. దీంతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును జెపిసికి సూచించాలని ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పాత చట్టాలను రద్దు చేయడం, లేదా వాటి స్థానంలో మార్పులు చేయడం కోసం రిపలింగ్ అండ్ అమెండింగ్ బిల్లును ప్రవేశపెట్టారు. కొత్త చట్టాలను తీసుకురావడానికి, లేదా పాత చట్టాల్లోని అనవసరమైన, పాత నిబంధనలను తొలగించడానికి దీన్ని ఉపయోగిస్తారు.



**బిల్లులకు హిందీ పేర్లను పెట్టడాన్ని వ్యతిరేకించిన ప్రతిపక్ష ఎంపిలు**

విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభలో వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లును ప్రవేశపెట్టగా, కీలక చట్టాలకు హిందీ పేర్లను పెట్టడాన్ని ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు. ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆర్ఎస్‌పీ ఎంపీ ఎన్‌కె ప్రేమచంద్రన్ మాట్లాడారు. బిల్లులకు హిందీలో పేర్లు పెట్టడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 348(బి)ని ఉల్లంఘించడ మేనని వాదించారు. కాంగ్రెస్ సభ్యుడు జోతిమణి, డిఎంకె సభ్యుడు టి.ఎం సెల్వగణపతి, సిపిఎం ఎంపి కె.రాధాకృష్ణన్ కూడా బిల్లు పేరును వ్యతిరేకించారు. "దీనిని నేను హిందీని రుద్దడంగా చూస్తున్నాను. ఇప్పటికే, తమిళనాడు జాతీయ విద్యా విధానం-2020లో త్రిభాషా విధానాన్ని వ్యతిరేకించినందున ఎస్ఎస్ఏ నిధులను కోల్పోయింది" అని జోతిమణి అన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దడానికి వ్యతిరేకంగా డిఎంకె ఎంపి టిఆర్ బాలు మాట్లాడారు.

**కార్మికులకు వ్యతిరేకం**

రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం కేంద్రంపై సిపిఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ విమర్శలు ఉపాధి హామీ పథకం హామీ ఇచ్చిన హక్కులను తొలగించడంతో మోడీ ప్రభుత్వం ఈ పథకాన్ని కార్మికులు, రాష్ట్రాలకు వ్యతిరేకంగా మారుస్తోందని సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ విమర్శించారు. సోమవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ వేతనాలతో సహా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిధులు సమకూర్చే ఈ పథకం ఆర్థిక భారంలో 40 శాతం రాష్ట్రాలు భరించాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్రాలు రూ.50,000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుందని వివరించారు. దీంతో ఒక్కో రాష్ట్రానికి దాదాపు రూ.2,000-రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతోందని విమర్శించారు. కేంద్రం మోసంతో రాష్ట్రాలపై పథకం బాధ్యతను విధించడాన్ని అభివృద్ధి అని చెప్పలేమని అన్నారు. ఒక కార్మికుడు ఉద్యోగం అడిగితే, కేంద్ర ప్రభుత్వం దానిని అందించడానికి బాధ్యత వహిస్తుందని, ఇది ఉపాధి హామీ పథకం ప్రధాన ఆలోచన అని తెలిపారు. అయితే మోడీ ప్రభుత్వం కొత్త బిల్లుతో ఈ పథకం ఈ లక్ష్యాన్ని తారుమారు చేసిందని విమర్శించారు. ముందుగా నిర్ణయించిన షరతుల ఆధారంగా కేంద్రం పంపిణీ చేసే నిధుల చట్రంలోనే ఈ పథకాన్ని అమలు చేయాలని చెబుతున్నారని వివరించారు. నిధులు అయిపోయిన తరువాత ఈ పథకం కూడా రద్దు చేయబడుతుందనీ, ఉపాధి హామీ పథకం గతంలో గ్రామసభలు, పంచాయతీలపై ఆధారపడి ఉండేదని అన్నారు. అయితే, మోడీ ప్రభుత్వం ఈ వ్యవస్థను సరిదిద్దాలని, బయోమెట్రిక్స్, జియో-ట్యాగింగ్, ఏఐ ఆడిట్ మొదలైన వాటిపై ఆధారపడాలని ప్రతిపాదించిందని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలోని సెక్షన్ 10 కింద ఏర్పాటు చేయబోయే కేంద్ర ఉపాధి హామీ మండలిలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీలు, వెనుకబడిన తరగతులు, మహిళల ప్రాతినిధ్యం ఉండేలా నిబంధనలు ఉన్నాయనీ, అయితే, కొత్త బిల్లులో రిజర్వేషన్లకు సంబంధించిన నిబంధనలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆయన చెప్పారు.

# ఇచ్చిన హామీని ఒక్క రోజులోనే నెరవేర్చిన నూతన సర్పంచ్

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 16**
**ఇల్లంతకుంట రిపోర్టర్ ఎల్ రాజు**
సాధారణంగా ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఓట్ల కోసం రకరకాల వాగ్దానాలు కురిపిస్తుంటారు. గెలిచిన తర్వాత హామీలను అమలు చేయడంలో కొందరు కాలయాపన చేస్తే.. మరికొందరు అసలు ఆ ఊసే ఎత్తరు.కానీ... రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఒక మహిళా సర్పంచ్ మాత్రం 'మాట ఇస్తే మడమ తిప్పని' నేతగా నిలిచారు. గెలిచిన మరుసటి రోజే తన తొలి హామీని నెరవేర్చి ప్రజల మనసు గెలుచుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా.. ఇల్లంతకుంట మండలం, కందికట్కూరు గ్రామంలో గత కొంతకాలంగా కోతుల సమస్య తీవ్రంగా ఉంది. కోతులు ఇళ్లపైకి రావడం, తినుబండారాలను ఎత్తుకెళ్లడం, పిల్లలను భయపెట్టడం, పంటలను నాశనం చేయడంతో గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను ఎవరూ




పరిష్కరించలేకపోయారు పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచిన చింతపల్లి విజయమ్మ గ్రామంలోని ప్రధాన సమస్యను గుర్తించారు. ప్రచార సమయంలో ఆమె గ్రామస్తులకు ఒక కీలక హామీ ఇచ్చారు. 'నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే.. గ్రామంలో కోతుల బెడద లేకుండా చేస్తాను' అని స్పష్టం చేశారు. గ్రామస్తులు ఆమె మాటలను నమ్మి.. భారీ మెజారిటీతో ఆమెను సర్పంచ్ గా గెలిపించారు. ఎన్నికల ఫలితాలు రాగానే సంబరాల్లో మునిగిపోకుండా.. విజయమ్మ తన బాధ్యతను గుర్తుంచుకున్నారు సర్పంచ్ గా గెలిచిన మరుసటి రోజే సొంత నిధులతో రంగంలోకి దిగారు. కోతులను పట్టే నిపుణులను గ్రామానికి రప్పించారు. గ్రామంలోని వివిధ వీధుల్లో తిరుగుతున్న సుమారు 100కు పైగా కోతులను చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుకున్న కోతులను సురక్షితమైన బోన్లలో బంధించి, గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా దూరంగా ఉన్న దట్టమైన అడవిలో వదిలిపెట్టేలా చర్యలు తీసుకున్నారు తను ఇచ్చిన చిన్నపాటి హామీని కూడా ఇంత చిత్తశుద్ధితో నెరవేర్చడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అంటే ఇలా ఉండాలని.. మాట తప్పని నాయకురాలు అంటూ చుట్టు పక్కల గ్రామస్తులు కొనియాడుతున్నారు. మిగిలిన గ్రామాల్లోని నూతన సర్పంచ్‌లు కూడా ఇదే విధంగా ప్రజల స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి.. ఇచ్చిన హామీలను నెరవేరిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కోతుల సమస్య తీరడంతో గ్రామస్తులు ఇప్పుడు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్నారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు వేయడమే కాదు.. ప్రజల నిత్యజీవిత సమస్యలను పరిష్కరించడం కూడా అని విజయమ్మ నిరూపించారు

# అందరికీ ఆమోదయోగ్యంగా డివిజన్లు ఉండాలి.

**- ప్రజలకు న్యాయం జరిగే విధంగా డివిజన్లు మార్పులు జరగాలి.**
**- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సికింద్రాబాద్ డిస్టిక్ ప్రెసిడెంట్ కరణం సురేష్..**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** ఇటీవల జిహెచ్ఎంసి విడుదల చేసిన డివిజన్ డిలిమిటేషన్ లో అందరికీ ఆమోదయోగ్యంగా డివిజన్లు ఉండాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సికింద్రాబాద్ డిస్టిక్ ప్రెసిడెంట్ కరణం సురేష్ అన్నారు.ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా డివిజన్ మార్పులు చేర్పులు జరగాలని సూచించారు. మంగళవారం సికింద్రాబాద్ లోని జోనల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ను కలిసి అడిగ్మెట్ డివిజన్ మార్పులు చేర్పులపై వినతి పత్రం అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ డీలిమిటేషన్ లో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గానికి అదనంగా మూడు వార్డులు పెరిగినందున అడిగ్మెంట్ డివిజన్ ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు మార్పులు చేర్పులు చేయాలని కోరినట్లు తెలిపారు. ఒక ప్రాంతాన్ని కలిపి ఇంకొక ప్రాంతానికి అన్యాయం




చేయకుండా డివిజన్ ప్రజలందరూ కలిసి ఉండే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అప్పుడే డివిజన్ ప్రజలు సంతోషంగా ఉండడమే వేగవంతమైన అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. జోనల్ కమిషనర్ను కలిసిన వారిలో విజయ్ యాదవ్, ఆనంద్ ముదిరాజ్, కిరణ్, సుధాకర్, గోవర్ధన్ రెడ్డి తదితర నాయకులు నేతలు ఉన్నారు.

# కాంగ్రెస్ సర్పంచ్ గా భానోత్ కేస్లీ విజయం

- సమిష్టి కృషితోటే విజయం సాధించాం. వీరబాబు
- కేస్లీ మంచితనమే ఆమెను గెలిపించింది వీరబాబు
- సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ బానోత్ కేస్లీ
- పంచాయతీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- ఈ గెలుపు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అంకితం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:**
చుంచుపల్లి : భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ కేస్లీ ప్రత్యర్థులపై 227 మెజారిటీతో ఘన విజయం సాధించారు. రెండో విడత జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థులపై బానోత్ కేస్లీ సర్పంచ్ గా ఐదుగురు వార్డు నెంబర్ లుగా విజయం సాధించారు. తెలంగాణ రెవిన్యూ శాఖ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వీరబాబు బలపరిచిన కాంగ్రెస్ రుద్రంపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన బానోతు కేస్లీ సర్పంచ్ గా గెలుపొందినారు. ఈ సందర్భంగా రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ. సర్పంచ్ గా గెలుపొందిన బానోత్ కేస్లీ గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులను వార్డు నెంబర్లను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఇక్కడ ఉన్న నాయకులు అనివార్య కారణాలవల్ల పార్టీకి దూరమయ్యారని గుమ్మడి శ్రీనివాస్ మాత్రమే పార్టీని నమ్ముకొని ఇక్కడ నిలుచున్నారని దానికి ప్రతిఫలంగానే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా భానోత్ కేస్లీ అందరి సహకారంతో గెలుపొందారని వారన్నారు. అనంతరం గెలుపొందిన రుద్రంపూర్ కాంగ్రెస్ సర్పంచ్ బానోత్ కేస్లీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో



సర్పంచ్ టికెట్ రావడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలని నాపై నమ్మకంతో రాత్రనక పగలనక చలిని సైతం లెక్కచేయకుండా నా గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ బానోత్ కేస్లీ. ఎటువంటి అవంచనియ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన అధికారులకు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ అభ్యర్థి బానోత్ కేస్లీ రుద్రంపూర్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయం ఐక్యమత్యమేనని కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధిస్తామని సమిష్టి కృషి తోటే ఈ విజయం సాధించామని రాబోవు ఎంపీటీసీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నదని వారన్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బానోత్ కేస్లీ విజయానికి యూత్ కాంగ్రెస్ సహకరించారని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన రజాక్. అనంతరం నూతన సర్పంచ్ గా ఎన్నికైన బానోత్ కేస్లీని శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు. ఈ సందర్భంగా నా గెలుపులో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ వీరబాబు కోనేరు చిన్ని గోపాల్ రావు ఆళ్ల మురళి ఆకునూరి కనకరాజు నిమ్మల రాజు రవి అజిత్ ఖాన్ శ్యామ్ శంకర్ సంపత్ మాజీ ఎంపీటీసీ పరమేష్ నిమ్మల సాగర్ బాచి మట్టపర్తి రమేష్ అంతడుపుల శివ అంతడుపుల శ్రీనివాస్ కొంకటి కృష్ణ కొంకటి సత్తి మహిళా నాయకురాలు ఆకునూరి సుప్రియ రాజ్యలక్ష్మి మహిళా నాయకురాలు యూత్ కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరును ఆదర్శంగా అభివృద్ధి చేసే అవకాశం నాకు ఇవ్వండి

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తప్పుడు ఆరోపణలు మానుకోవాలి
- పర్వతగిరి మహేశ్వరి ఓడించేందుకు ఎన్ని కుట్రలు చేసినా టిఆర్ఎస్ కు పరాభవం తప్పదు
- కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:**
ఆత్మకూరు మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంతో పాటు



తెలంగాణకే ఆదర్శంగా అభివృద్ధి చేసే అవకాశాన్ని ఆత్మకూరు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి రాజు కు ఓటు వేసి నాకు ఇవ్వాలని కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు ప్రచారంలో ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రానికి డబుల్ బెడ్ రూములు, రేషన్ కార్డులు ఇస్తామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మోసం చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తప్పుడు ఆరోపణలు చేసే ముందు నువ్వు చేసిన తప్పులు ప్రజలకు చేసిన మోసాలను గుర్తుంచుకోవాలని కుడా చైర్మన్ రెడ్డి హితవు పలికారు. మహిళల ముందు ఆత్మకూరు గ్రామ ప్రజలను అవమానపరిచే విధంగా సిగ్గు, శరం అని మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రశ్నించారు. ప్రజలు గుణపాఠం చెప్పినా కూడా నీలో మార్పు రాలేదని మహిళలను గౌరవించడం నేర్చుకోమని కూడా చైర్మన్ ఇనగాల అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రానికి ప్రభుత్వం నిధులతో పాటు కూడా నిధులు కూడా తీసుకొచ్చి ఆదర్శంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని వెంకటరామిరెడ్డి ఆత్మకూరు ప్రజలకు భరోసా ఇచ్చారు. 24 గంటలు ఆత్మకూరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తా నన్ను చూసి నా మాట మీద నమ్మకం తోటి ఓట్లు వేసి పర్వతగిరి మహేశ్వరి ని గెలిపించాలని కూడా చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. ఎవరికి అవసరమొచ్చినా మీ కుటుంబ సభ్యునిగా ఉండి ఆత్మకూర్ కి కావాల్సిన ఇందిరమ్మ గృహాలు, గీతా నేత కార్మికులకు వితంతువులకు వృద్ధులకు త్వరలోనే కొత్త పింఛన్లు ఇప్పిస్తానన్నాడు. పార్టీ కోసం పనిచేసే నేతల అందరికీ పదవులు కూడా అందించే విధంగా చూస్తానని గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలు ప్రజలకు తెలియజేసి భారీ మెజార్టీతో మహేశ్వరిని గెలిపించాలని సూచించారు.

# బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించడం మీ బాధ్యత.. అభివృద్ధి నా బాధ్యత... ప్రశ్నించే గొంతుక...

- ఎదిరించేవాడు లేకుంటే బెదిరించే వాడిదే రాజ్యం.. యువకులు మేలుకోండి...
- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కూస సరిత సుదర్శన్..


**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:**
చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా ప్రజా సేవ చేయడం కోసం బరిలో నిలిచాము. పంచాయితీ ఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్ధంగా భారత రాజ్యాంగ నియమావళిని అనుసరించి నన్ను గెలిపించి నో మనీ, నో అవినీతి,అంటూ ఆశయంతో విలువలతో కూడిన పట్టుదల నిజాయితీతో మీ ముందుకు వస్తున్న నిస్వార్థ సేవకులు కూస సరిత సుదర్శన్ కు గ్రామ ప్రజలే పాలకులుగా మనసుపెట్టి ఆదరించి మన బ్యాట్ గుర్తుకు అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించి గెలిపించగలరని, ఇంటి ఇంటికి గడప గడపకు ప్రతి వాడ వాడకు వెళ్లి ఓటర్లను కలిసి అభ్యర్థించారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అయినా మమ్మల్ని గెలిపిస్తే ఖాదర్ పేట గ్రామపంచాయతీ ప్రజలకు సరైన పాలనలో ప్రభుత్వ నిధులను సమాగ్రాభివృద్ధి చేసి చూపడానికి మేము సిద్ధంగా ఉన్నాము కనుక మాకు ఒకసారి అవకాశం ఇచ్చి మమ్మల్ని ఆదరించి ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేయగలరు. ఈ సందర్భంగా స్వార్థపరుల వల్ల ఓటుకు నోటు ఉన్నన్నీ రోజులు అభివృద్ధి జరగదు. ప్రజలకు



సమస్యలు వచ్చినప్పుడు నాయకులకు దండం పెట్టిన పరిష్కారం కాదు. అందుకే మనకు వచ్చిన ఈ ఒక్క అవకాశాన్ని గ్రామ ప్రజలు మార్పు కోసం బ్యాట్ గుర్తుకు ఓటేస్తే, ప్రజలు కోరుకున్న గ్రామాభివృద్ధిని ప్రగతి బాటలో నడిపించి సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తనయుడు కూస నితిన్ పటేల్, స్నేహితులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా పల్లె రవికుమార్ గౌడ్ గెలుపే గ్రామ అభివృద్ధికి మార్గం కొరపల్లి గ్రామస్తులు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:**
కొరపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, గ్రామ అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్న పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్ గౌడ్ సేవలను గ్రామ ప్రజలు కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలు, విద్యార్థులు, ఆలయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తూ అనేక సమస్యల పరిష్కారంలో ముందుండి నిలిచారని గ్రామస్తులు తెలిపారు. అదే పల్లె కుటుంబం నుంచి పల్లె రవికుమార్ గౌడ్ కొరపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా, ఆయనను గెలిపించుకోవాలని గ్రామ ప్రజలు ఏకతాటిపై నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. పల్లె రవికుమార్ గౌడ్ సర్పంచ్‌గా గెలిస్తే కొరపల్లి గ్రామం అభివృద్ధి దిశలో ముందుకెళ్తుందని, ఏ సమస్య వచ్చినా పల్లె కుటుంబం మమ్మల్ని ఆదుకుంటుందనే నమ్మకం ఉందని గ్రామస్తులు



పేర్కొన్నారు. ఇప్పటివరకు గ్రామాన్ని నడిపించిన కొందరు నాయకులు స్వార్థం, స్వలాభాలకే పరిమితమై గ్రామ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. నిస్వార్థంగా అనేక మంది పేదలకు సహాయం చేసిన పల్లె కుటుంబమే కొరపల్లిని తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దగలదని గ్రామ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామానికి నిజంగా మంచి చేసే నాయకుడు కావాలి కానీ, ఆర్భాటాలు చేసే నాయకులు వద్దని స్పష్టం చేస్తూ, ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి పల్లె రవికుమార్ గౌడ్‌ను గెలిపిస్తామని గ్రామ ప్రజలు ఘాటుగా తెలిపారు.

# ట్రాలీ లారీ పై నుండి గ్రానైట్ రాళ్లు బోల్తా

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:**
ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వి యం బంజర్ రింగ్ సెంటర్ వద్ద ట్రాలీ లారీ పై నుండి మూడు గ్రానైట్ రాళ్లు భోల్తా తప్పిన పెను ప్రమాదం కరీంనగర్ నుండి కాకినాడ వైపు వెళ్తున్న ట్రాలీ లారీ రింగ్ సెంటర్ వద్ద ఆకస్మాతుగా బ్రేక్ వేయడంతో ఆటో స్టాండ్ ముందు లారీ పై నుండి మూడు గ్రానైట్ రాళ్లు దొర్లి రహదారి పై పడిపోయాయి ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది





# జోగిపేటలో అయ్యప్ప పల్లకి సేవ.. అభరణాల ఊరేగింపు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:**
జోగిపేట పట్టణ కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆభరణాలు ఊరేగింపును సోమవారం అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు , స్వామివారి పల్లకి సేవ శోభయాత్ర



స్వాములు,భక్తులు కన్ను పండువగా నిర్వహించారు. స్థానిక రాజరాజేశ్వర మందిరం నుంచి ప్రారంభమైన అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు అయ్యప్ప మందిరం వరకు సాగింది. పేటయ్ తుళ్లి ఆటలు, మహిళల కోలాటం, అయ్యప్ప దీక్షదీక్షదారుల శరణుఘోష చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అభరణాల ఊరేగింపు అనంతరం అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించి స్వర్ణాభరణాలు అలంకరించారు. మండల సంఖ్యలో భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి పూలతో అభిషేకం చేస్తూ చుట్టుపక్క గ్రామాల ప్రజలు కూడా ఆభరణాల ఊరేగింపు పల్లకి సేవలో పాల్గొన్నారు ఒక్కసారిగా జోగిపేట అయ్యప్ప నామస్మరణతో మార్మోగిపోయింది

# వెంకటేశ్వరపల్లెలో బోయిని లావణ్య సమ్మయ్య ఇంటింటి ప్రచారం జోరు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:**
జమ్మికుంట మండలం వెంకటేశ్వర పల్లె గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బోయిని లావణ్య సమ్మయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలిసి ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు



వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గెలుపు సాధిస్తే గ్రామంలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఇంటింటి ప్రచారానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించగా, అభివృద్ధి కోరుకునే నాయకురాలిగా లావణ్య సమ్మయ్యపై విశ్వాసం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ వార్డ్ నెంబర్ గా బోనగిరి నాగమణి గెలుపు

- నా గెలుపులో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- గౌతమ్ పూర్ బిఆర్ఎస్ ఇంచార్జ్ బోనగిరి శ్రీకాంత్ కు కృతజ్ఞతలు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:**
చుంచుపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీ ఐదవ వార్డు బిఆర్ఎస్ వార్డు నెంబర్ అభ్యర్థినిగా బోనగిరి నాగమణి 48 ఓట్లతో ప్రత్యర్థి పై 11 ఓట్ల మెజార్టీతో గెలుపొందినారు. గౌతమ్ పూర్ ఐదవ వార్డులో మొత్తం 240 ఓట్ల గాను 144 ఓట్లు పోలవగా భువనగిరి నాగమణికి 48 రావడం ప్రత్యర్థి పై 11 ఓట్లతో గెలుపొందినారు. నాగమణి భర్త బోనగిరి శ్రీకాంత్ బి ఆర్ ఎస్ గౌతమ్ పూర్



ఇన్చార్జిగా కొనసాగుతున్నారు పార్టీ ఆదేశాల మేరకు పార్టీ గెలుపే లక్ష్యంగా గౌతమ్ పూర్ లో రెండు బిఆర్ఎస్ వార్డులు కైవాసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన వార్డు సభ్యులు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన నా వార్డు ప్రజలకు నా గెలుపులో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన బోనగిరి నాగమణి. మొట్టమొదటిసారిగా వార్డ్ నెంబర్ గా పోటీ చేసే అవకాశం మాకు కల్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మమ్మల్ని గెలిపించిన గౌతమ్ పూర్ ఇంచార్జి బోనగిరి శ్రీకాంత్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# కమాన్ పూర్ లో డంపు యార్డు ఏర్పాటు ను విరమించుకోవాలి

- ప్రజలను గోస పెట్టకండి డంపు యార్డ్ ఏర్పాటు పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది
- కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి



**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** కొత్తపల్లి రూరల్ మండలం కమాన్ పూర్ గ్రామంలో డంపు యార్డు ఏర్పాటును తక్షణం విరమించుకోవాలని కొత్తపల్లి రూరల్ బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఆయన కొత్తపల్లి లో మాట్లాడుతూ కమాన్ పూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 116 లో గల దాదాపు15 ఎకరాలను ప్రభుత్వ భూమిని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డంపు యార్డు కోసం కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు . ఇక్కడి గ్రామంలో సగం భూమి ఎల్ఎండి బ్యాక్ వాటర్ కింద , మరికొంత భూమి గుట్టల కింద ఉందని , ఆ భూమిని గ్రానైట్ వ్యాపారాలు ఆక్రమించి వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ 116 సర్వే నెంబర్ లో మిగిలిన ప్రభుత్వ భూమిలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని తెలిపారు . ఆ ఇండ్లకు సమీపాన కరీంనగర్ డంపు యార్డు కోసం స్థలం కేటాయించడం సరికాదన్నారు. స్థానిక గ్రామ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని , ప్రభుత్వం తీసుకున్న డంపు యార్డు ఏర్పాటు ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డంపు యార్డ్ ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలంతా తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని ఆయన తెలిపారు. ఇక్కడి ప్రభుత్వ స్థలంను ఐకెపి సెంటర్ కు కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ఆర్మూర్ లో క్షత్రియ సమాజ్ ఎన్నికల కరపత్రాల ఆవిష్కరణ

- ఈనెల 21న నామినేషన్ల స్వీకరణ..
- ఈనెల 28న ఎన్నికల పోలింగ్..
- సమాజ్ ఎన్నికల అధికారి డమాంకర్ రవీందర్..



**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** ఆర్మూర్ పట్టణంలోని దత్తాత్రేయ లక్ష్మీనారాయణ మందిరంలో ఎస్ ఎస్ కె క్షత్రియ సమాజ్ ఎన్నికల నిర్వహణ కరపత్రాలను ఎన్నికల అధికారి డమాంకర్ రవీందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆర్మూర్ పట్టణంలోని చిన్న బజార్ లో గల లక్ష్మీనారాయణ మందిరంలో ఆదివారం క్షత్రియ సమాజ్ ఎన్నికల షెడ్యూల్ కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. ఈనెల 21న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. 22న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నామినేషన్ల దరఖాస్తుల పరిశీలన, సాయంత్రం 4 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన చేస్తామన్నారు. 23న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుంది. అదేరోజు సాయంత్రం 5 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, 24న ఉదయం 11 గంటలకు ఎన్నికల గుర్తుల కేటాయింపు జరుగుతుందన్నారు. 28న ఉదయం 8 గంటల నుండి 2 గంటల వరకు లక్ష్మీనారాయణ మందిరం, క్షత్రియ సమాజ్ పాఠశాలలో ఎన్నికల పోలింగ్ జరుగుతుందన్నారు. అదేరోజు మధ్యాహ్నం మూడున్నర గంటల నుండి ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి గోడ రాతలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు పెట్టడాన్ని నిషేధించమన్నారు. ఈనెల 28న జరిగే ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వేయడానికి ప్రభుత్వంచే జారీ చేసిన ఏదైనా ఫోటో గుర్తింపు కార్డు తప్పకుండా తీసుకొని రావాలని ఆయన కోరారు. గుర్తింపు కార్డు తీసుకొని వచ్చిన వారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సహాయ అధికారులు కర్తన్ కిషన్, దొండి రవీందర్, సలహాదారులు బుడ్డ శంకర్, సాత్ పుతే శ్రీనివాస్, బొబిడే గంగా కిషన్, ఎన్నికల పరిశీలకులు కర్తన్ హరి నారాయణ, సాత్ పుతె తులసీదాస్, డిప్యూటీ ఎన్నికల అధికారి బాదాం రాజేందర్, న్యాయ సలహాదారులు అల్జాపూర్ చంద్రప్రకాష్, క్షత్రియ సమాజ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగమోహన్, కోశాధికారి వైద్య సంజయ్, క్షత్రియ యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పుతె సంతోష్, దుమాని నీరజ్ పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తా: మందపాటి వెంకట రెడ్డి(చిన్నబాబు)

- బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని కందుకూరు గ్రామస్తులకు విజ్ఞప్తి

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** వేంసూరు మండలంలోని కందుకూరు పంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మందపాటి వెంకట రెడ్డి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధిపై పలు కీలక హామీలు ఇస్తూ, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మందపాటి వెంకట రెడ్డి మాట్లాడుతూ, "ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా" అని బలంగా చెప్పారు. కందుకూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేస్తానని మాటిచ్చారు. కేవలం ఎన్నికల హామీలు ఇవ్వడం కాకుండా, గ్రామస్థాయిలో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి



చేస్తానని, ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని తెలిపారు.ఈ నేపథ్యంలో, గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని, తమకు కేటాయించిన 'బ్యాట్' గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మందపాటి వెంకట రెడ్డి(చిన్నబాబు) విజ్ఞప్తి చేశారు.

# ఓడిన గెలిచిన మీ సేవకే నా జీవితం అంకితం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:**




ధర్పల్లి సర్పంచ్ గా ఓడిన కరక గంగారెడ్డి ప్రజల వెంటే నుంటానని గాంధీ చౌక్ లొ ప్రెస్ మీట్ నిర్వహించారు ప్రెస్ మీట్ లో కర్క గంగారెడ్డి మాట్లాడుతూ నన్ను ఇంత ఆదరించి 1500 పైచిలుకు ఓట్లు వేసిన ఓటర్లు అందరికీ పాదాభివందనాలుఅని ఆయన అన్నారు గెలుపు ఓటములు సహజమని గెలుపొందిన వారు తన విధులు నిర్వహిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నామన్నారు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ అభివృద్ధి అంటే ఏమిటో అని ప్రజలకు చూపించాలని అందులో మసహాకారము ఏమన్నా ఉంటే మేము కూడా మీతో సహకరిస్తామని ఊరు అభివృద్ధి నా చివరి కోరిక అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కర్క గంగారెడ్డి మాజీ సర్పంచ్, కోమటి దాసు, జెర్ర మైపాల్ యాదవ్, కరక పెద్ద బాల్రెడ్డి, వార్డ్ మెంబర్ రాజు, తాళ్ల రాము, నరేష్, చిలుక మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కోగంటి బాబు ని సన్మానించిన ఉద్యోగస్తులు



**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** కంచికచర్ల రాష్ట్ర మార్కెట్ యార్డ్ సంఘ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కోగంటి బాబును కంచికచర్ల ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పి ఆర్ యన్ ఆర్జీ ఈ ఎస్ ఉద్యోగస్తులు స్థానిక మార్కెట్ యార్డ్ నందు రాష్ట్ర మార్కెట్ యార్డ్ సంఘ ఉపాధ్యక్షులు స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబును శాలువాలతో ఘనంగా సన్మానించుటమే కాక వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర మార్కెట్ యార్డ్ సంఘ ఉపాధ్యక్షులు కోగంటి బాబు ఉద్యోగస్తులతో మాట్లాడుతూ మీరు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించడమే కాక మీరందరు సమన్వయతో పనిచేసి ప్రభుత్వం ప్రవేశపెట్టేపథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలన్నారు అలాగే కంచికచర్ల మండల అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అప్పారావు ఎంఈఓ యు గురునాథం పంచాయతీ ఈవో సుబ్రమణ్యం ఏపీవో రమాదేవి పలువురు ఉద్యోగస్తులు ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగినది

# క్షత్రియులకు కోర్టు కేసులలో మరియు ఉచిత నోటరీ సేవలు

- ప్రకటించిన న్యాయవాది గటడి ఆనంద్



**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** ఆర్మూర్ లో కానీ ఇతర గ్రామాలలో ఉన్న క్షత్రియ సోదరులకు క్షత్రియ కులస్తులకు కోర్టు కేసులలో ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా నోటరీ కేసులు వాదిస్తానని ఆర్మూర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, గటడి ఆనంద్ సేవా తత్పరుడు, ఆలు జిల్లా కన్వీనర్, వివిధ బ్యాంకుల సలహాదా రుడు గటడి ఆనంద్ ప్రకటించారు. పట్టణం లోని చిన్న బజార్ వద్ద గల శ్రీ లక్ష్మీనారాయణ మందిరంలో తెలుపుతూ క్షత్రియ కులస్తులకు ఎటువంటి కేసులైన ఉచితంగా వాదిస్తానని తెలిపారు.గత నాలుగు సంవత్సరాల నుండి ఉచిత నోటరీ సేవలు అందిస్తున్నారు. అలాగే క్షత్రియులకు ఎటువంటి కేసులైనా ఉచితంగా వాదిస్తానని, న్యాయవాది గటడి ఆనంద్ క్షత్రియులు వినియోగించుకోవాలని తెలిపారు. క్షత్రియ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భార్య సర్పంచ్ భర్త ఉపసర్పంచ్

- ప్రజాసేవే మా లక్ష్యం ప్రజలతో మమేకమైతాం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** చుంచుపల్లి డిసెంబర్ 15 (): భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో



ఆసక్తికరమైన సన్నివేశం వెంకటేశ్వర కాలనీ పంచాయతీలో చోటుచేసుకుంది. ఆదివారం డిసెంబర్ 14వ తారీఖున రెండో విడత ఎన్నికలలో ఈ అరుదైన సంఘటన చోటుచేసుకుంది.ఒకరు సర్పంచ్ బరిలో ఉన్నారంటే ఆ కుటుంబం నుంచి మరొకరు వార్డు స్థానాలకు కూడా బరిలో ఉండరు. ఇక్కడ మాత్రం భార్యాభర్తలు ఇద్దరు పోటీలో ఉండి ఇద్దరూ విజయం సాధించారు. మండలంలోని వెంకటేశ్వర కాలనీ పంచాయతీలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఎన్నికల్లో భార్య తేజవత్ సరిత నాయక్ సర్పంచ్ విజయం సాధించగా.. ఆమె భర్త తేజావత్ రతన్ నాయక్ ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు. భార్యాభర్తలిద్దరూ సర్పంచ్ ఉప సర్పంచ్ ఉండడంతో మండలంలో ఈ విషయం చర్చనీయ అంశంగా మారింది. నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మేము ముందుంటామని బిఆర్ఎస్ పార్టీ సమిష్టి కృషితోటే ఈ విజయం సాధ్యమైందని . టిఆర్ఎస్ పార్టీ చుంచుపల్లి మండల అధ్యక్షులు ముత్యాల రాజేష్ కి జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావుకి సహకరించిన నాయకులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్.

9

# కొత్వాల నాయకత్వంలో ఎంపీ రఘురాంరెడ్డి ని కలిసిన పాల్వంచ కాంగ్రెస్ నేతలు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో పాల్వంచ కాంగ్రెస్ నాయకులు



కలిశారు. పాల్వంచ మండలం పరిధిలోని 17 పంచాయతీలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ అయిన ఎంపీ రఘురాంరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనకు కాంగ్రెస్ అభ్యర్థుల విజయం విషయాన్ని విశ్లేషించారు. ఈ సందర్భంగా ఎంపీ నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు మాజీ జెడ్పీ చైర్మన్ బరపటి వాసుదేవరావు,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పెద్దమ్మగుడి చైర్మన్ బాలునేని నాగేశ్వరరావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు,డిష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఒక్క అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తా.. బాలరాజు దేవ గౌడ్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్16:**



గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలరాజు దేవగౌడ్ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధిపై పలు కీలక హామీలు ఇస్తూ, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మాట్లాడుతూ, "ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా" అని బలంగా చెప్పారు. లింగన్నపేటగ్రామ పంచాయతీ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేస్తానని మాటిచ్చారు. కేవలం ఎన్నికల హామీలు ఇవ్వడం కాకుండా, గ్రామస్థాయిలో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని తెలిపారు.ఈ నేపథ్యంలో, గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని, తమకు కేటాయించిన 'ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

– గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది ఎమ్మెల్యే మెఘా రెడ్డి




మేకార్తి దినపత్రిక డిసెంబర్16: మూడవ విడత ఎన్నికల ప్రచారంలో చివరి రోజు పాల్గొని ప్రచారం చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచులతో కొందరు సన్నాసులు చీకటి ఒప్పందాలకు పాల్పడుతూ ఫోటోలు దిగుతూ ప్రజల ముందు నిస్సిగ్గుగా నీతులు వల్లిస్తున్నారని ఇలాంటి రాజకీయ వ్యభిచారానికి పాల్పడి నాయకులను ప్రజలు ఎప్పటికీ నమ్మబోరని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం పెబ్బేరు మండలంలోని రంగాపురం, జనంపల్లి,బూడిదపాడు, పాతసుగుర్,కొత్త సూగూరు, యాపర్ల,గుమ్మడం, గుమ్మడంతాండ,అయ్యావారిపల్లి, పాత పల్లి, గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేకి స్వాగతం పలుకుతూ డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ పూల వర్షం కురిపించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో నాయకులుగా చలామణి అయ్యే కొందరు చీకటి ఒప్పందాలకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారానికి తెర లేపారని ఆయన అన్నారు.కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి పనిచేసే వారికి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొనే వారిని దగ్గరకు కూడా రానివ్వకూడదన్న మాటలను కొందరు సన్నాసులు వక్రీకరించి శునకానందం పొందుతున్నారని ఆయన అన్నారు.ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసిన నీచ రాజకీయాలు చేసిన గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి బలం ఎక్కువగా ఉందని నేడు సర్పంచులుగా నిలబడిన అభ్యర్థులు ఎవరు అధైర్య పడకూడదని అంతిమంగా మనమే విజయం సాధిస్తామని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల,ఉచిత కరెంటు,ఉచిత ఆర్టీసీ బస్సు,మహిళలకు వడ్డీ లేని రుణాలు,సన్న బియ్యం పంపిణీ,ఉన్నత విద్య,మెరుగైన వైద్యం అందిస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని రానున్న మూడు సంవత్సరాలలో గ్రామాలన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిస్తే గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతాయన్నారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని అలాంటి పాలన అందించిన నాయకులు నేడు నీతులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నీతి మాలిన తనం అన్నారు.మూడు సంవత్సరాలు మరో 10 సంవత్సరాలు మొత్తం 13 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని దొంగల మాటలను నమ్మి ఇతరులకు అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి,పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి,వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వనపర్తి పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, పట్టణాధ్యక్షులు వెంకట్రాములు,నాయకులు రంజిత్ కుమార్,దయాకర్ రెడ్డి,సత్యం, రాములు యాదవ్,వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 7వ వార్డు మెంబర్గా నన్ను ఆశీర్వదించండి.. దోసల నీలిమ .. వెంకట్ రాజం.



మేకార్తి దినపత్రిక డిసెంబర్16: గంభీరావుపేట మండల కేంద్రంలోని 7వ వార్డ్ మెంబర్గా ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ చేసినటువంటి గ్రామాల అభివృద్ధి చూసి అలోచించి ఓటు వేయాలని వాడలో ఏ సమస్య వచ్చినా ముందుండి తీరుస్తానని తప్పకుండా మీ ఆశీర్వాదం మాపై ఉండాలని నాకు ఒక్క అవకాశం 7వ వార్డు అభివృద్ధి కొరకై యువత ఆలోచించి కేటీఆర్ కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధిని చూసి"స్టూల్" గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు

## ముస్తఫా నగర్ 8వ వార్డు మెంబర్గా నన్ను ఆశీర్వదించండి.. కొక్క దేవేందర్ యాదవ్.



మేకార్తి దినపత్రిక డిసెంబర్16: గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలోని 8వ మెంబర్గా ఇంటింటి ప్రచారంలో భాగంగా బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బిజెపి పార్టీ చేసినటువంటి గ్రామాల అభివృద్ధి చూసి అలోచించి ఓటు వేయాలని వాడలో ఏ సమస్య వచ్చినా ముందుండి తీరుస్తానని తప్పకుండా మీ ఆశీర్వాదం మాపై ఉండాలని నాకు ఒక్క అవకాశం 8 వార్డు అభివృద్ధి కొరకై యువత ఆలోచించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసినటువంటి అభివృద్ధిని చూసి"గ్యాస్ పొయ్యి" గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు

## గ్రామీణ ఉపాధి హామీ, పథకం రద్దు కు కేంద్రం బిల్లు వెంటనే ఉపసంహరించుకోవాలి టీ స్, మాజీ ఉపాధి హామీ మండలి డైరెక్టర్.. డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుడిమాండ్

మేకార్తి దినపత్రిక డిసెంబర్16: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంది ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్ సభలో సభ్యులకి ఇచ్చింది. ఈ మేరకు శ్వాసనే వర్గాల వెల్లడించాయి గతంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా వందరోజుల పని దినాలను కల్పించి గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి మధ్యతరగతి కుటుంబాలను గుర్తించి బిలో పవర్టీ కలిగిన ఉపాధి కూలీలను గుర్తించి ఉపాధి పథకం యొక్క జాబ్ కార్డుని ఇచ్చి వారికి వందరోజుల పని దినాలను గత ప్రభుత్వం కల్పించారు దానిద్వారా మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో బాసటగా ఉపయోగపడేది ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మర్చి పూజ్యా బాపూ గ్రామీణ రోజుగార్ యోజనపూజనా గా మార్చింది పని దినాల సంఖ్యను 100 నుంచి 125 కి పెంచడం ద్వారా ఉపాధి కూలీలకు భారమవుతుందని దీన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని వందరోజుల పని దినాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చి రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఉపాధి కార్మికులకు రోజువారి వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేస్తే ఉపాధి కూలీలను ఏకం చేసి సంఘటితంగా పోరాటాల ద్వారా వారికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని ఉపాధి హామీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వ నాయకత్వంలో ఇప్పుడు జరుగుతున్న లోక్ సభ సమావేశంలో నిర్ణయం తీసుకొని పేద మధ్యతరగతి ప్రజలకు జాబ్ కార్డులు అత్యధికంగా ఇవ్వాలని వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.





## పరకాల మాజీ ఎమ్మెల్యేను కలిసిన మచ్చాపూర్ నూతన సర్పంచ్ అభివృద్ధిపై చర్చ



మేకార్తి దినపత్రిక డిసెంబర్16: పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని నూతనంగా ఎన్నికైన మచ్చాపూర్ గ్రామ సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో గ్రామ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా నిలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలిచ్చిన విశ్వాసాన్ని అభివృద్ధిగా మలచాలని సూచించారు. గ్రామ మౌలిక వసతులు, రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. నూతన సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే సూచనలు తమకు మార్గదర్శకంగా ఉంటాయని పేర్కొన్నారు. మచ్చాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు బృందంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం గ్రామాభివృద్ధిపై ఆశలు పెంచుతూ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకానికి 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



మేకార్తి దినపత్రిక డిసెంబర్16: అప్పిడీసీ గో.రూట్ .671 ద్వారా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ 17 వేల ఎకరాల ఆయకట్టుకు ఊపిరి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కింద రూ.15 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ నిధుల మంజూరుతో పథకం పరిధిలోని సుమారు 17 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం తిరిగి అందుబాటులోకి రానుందని ఆమె తెలిపారుగత వైసీపీ పాలనలో ఈ కీలక ఎత్తిపోతల పథకం పూర్తిగా నిర్లక్ష్యానికి గురై గత పాలకులు మోటార్లను కూడా అమ్ముకున్నారని తంగిరాల సౌమ్య విమర్శించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లినట్లు తెలిపారు విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) మరియు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీ రాజగోపాల్ (తాతయ్య) కలిసి జగ్గయ్యపేట%-%నందిగామ నియోజకవర్గాలకు అనుసంధానంగా ఉన్న వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతులకు తక్షణమే నిధులు మంజూరు చేయాల్సిన అవసరాన్ని ఇటీవల కాలంలో వివరించినట్లు పేర్కొన్నారు దీని ఫలితంగానే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కింద రూ.15 కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తంగిరాల సౌమ్య హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ సంబంధిత శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## గంభీరావుపేట ప్రజలుఒక అవకాశం ఇవ్వండి.. కోడె స్వప్న. రమేష్



మేకార్తి దినపత్రిక డిసెంబర్16: మండల కేంద్రంలోని సుభాష్ నగర్ నుండి గాంధీ చౌక్ వరకు మహిళలతో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు ఈ ర్యాలీకి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ పటేల్ విచ్చేసి ఓటర్లను ఉంగరం గుర్తుకు ఓటేయాలని పట్టణ ప్రజలను కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కోడె స్వప్న రమేష్ విద్యావంతులు పట్టణ అభివృద్ధి కోసం పాటుపడతానని కేంద్ర హెూం సహాయక మంత్రి బండి సంజయ్ సహకారంతో పట్టణంలో మోడల్ కూరగాయల మార్కెట్. కేజీ టు పీజీ వద్ద మినీ బస్టాండ్. వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల అధికారంలో ఉండి పట్టణాన్ని ఏమి అభివృద్ధి చేశారని. అధికారం లేకున్నా అది ఇది చేస్తామని కల్లబొల్లి మాటలు చెబుతున్నారు తప్ప స్థానిక మంత్రి అయి ఉండి ఏ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చారు అని నిలదీశారు కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. బిజెపి పార్టీ అభ్యర్థి అయిన కూడా స్వప్న రమేష్ లను గెలిపిస్తే కేంద్ర నిధుల ద్వారా పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తారని బిజెపి బలపరిచిన అభ్యర్థికి స్వప్నకు రింగు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

## బీసీ రిజర్వేషన్ల పెంపుదలను తెలంగాణ ఉద్యమం తరహాలో ముందుకు తీసుకెళ్తాం

– ఎంపీ రవిచంద్ర

మేకార్తి దినపత్రిక డిసెంబర్16: బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ తెలంగాణ ఉద్యమం తరహాలో పోరాటం కొనసాగిస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ఈ మేరకు పార్లమెంటులో ప్రైవేట్ మెంబర్ బిల్లును కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీ వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదేళ్ల పాలనలో చిత్తశుద్ధితో పనిచేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 2014 జూన్ 14న మహిళలు, ఓబీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం, బీసీ జేఏసీల ఆధ్వర్యాన సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలకు న్యాయమైన హక్కులు, రాజ్యాధికారంలో సముచిత వాటా కోసం బీఆర్ఎస్ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. కులగణనలో బీసీల జనాభాను తక్కువగా చూపడం, కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ల అమలు, ఇతర 56 హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ ఉద్యమిస్తున్నదన్నారు. కేసీఆర్ మార్గనిర్దేశనలోనే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టామని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన 432 హామీలను అమలు చేయకుండా 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర విమర్శించారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ మద్దతు ఇవ్వాల్సిందేనని, లేనిపక్షంలో ప్రజల్లో




ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు ఇప్పటికీ న్యాయం జరగడం లేదని, స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు, చట్టసభల్లో మహిళలతో పాటు 33 శాతం ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

మేకర్తి దినపత్రిక

17-12-2025

# సినిమా

## సోగ్గాడు స్వర్ణోత్సవ కర్టెన్ రైజర్




నటుడిగా, వ్యక్తిగా నటభూషణ శోభన్ బాబుకు ఓ ప్రత్యేకస్థానం ఉందని సీనియర్ నటుడు మురళీమోహన్ అన్నారు. శోభన్ బాబు కథానాయకుడిగా రూపొందిన 'సోగ్గాడు' చిత్రం 50 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా సురేష్ ప్రొడక్షన్స్, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19న హైదరాబాద్ లో స్వర్ణోత్సవ వేడుకను నిర్వహించబోతున్నారు. అలాగే సురేష్ ప్రొడక్షన్స్ అదే రోజున ఈ సినిమాను రీ రిలీజ్ చేయనుంది. ఈ క్రమంలో హైదరాబాద్ లోని రామానాయుడు స్టూడియోలో స్వర్ణోత్సవ కర్టెన్ రైజర్ (ముందస్తు) ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ, "నాకు తొలి అవకాశం ఇచ్చింది నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు అయితే నన్ను ప్రోత్సహించింది దాసరి నారాయణరావు, నన్ను సినిమా రంగం లోనికి రమ్మని ఆహ్వానించింది శోభన్ బాబు. నా జీవితంలో ఈ ముగ్గురినీ ఎన్నటికీ మరచిపోలేను. శోభన్ బాబుతో నేను 'ముగ్గురు మిత్రులు' అనే చిత్రం కూడా తీశాను. క్రమశిక్షణకు ఆయన మారుపేరు. ఆయన నుంచి నాలాంటి వారెందరో స్ఫూర్తి పొందారు. మా బ్యానర్ లో తీసిన "అతడు' సినిమాలో ఓ ముఖ్య పాత్ర కోసం ఆయనకు బ్లాంక్ చెక్కు ఇచ్చి నటించమని కోరాను. కానీ ఆయన అంగీకరించలేదు. అందాల నటుడిగా నాకున్న పేరును అలానే కొనసాగించాలంటే ఇతర పాత్రలు ఏవీ చేయకూడదని నిర్ణయించుకున్నట్టు అప్పట్లో నాకు చెప్పారు. అయన భౌతికంగా దూరమై 17 ఏళ్లు అయ్యింది. అంతకుముందు 13 సంవత్సరాలు పాటు ఆయన నటించలేదు. అంటే 30 ఏళ్లు గడిచినా శోభన్ బాబు ను గుర్తుపెట్టుకుని అభిమానులు మంచి మంచి కార్యక్రమములు నేటికీ చేస్తున్నారంటే... అది శోభన్ బాబు పట్ల వారికి ఉన్న ప్రేమ, గౌరవమే కారణం" అని అన్నారు.

## బ్లాక్‌బస్టర్ కు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ 'పతంగ్'లో ఉన్నాయి

ప్రతిష్ఠాత్మక సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో రూపొందుతున్న చిత్రం 'పతంగ్' పతంగుల పోటీతో రాబోతున్న ఈ యూత్‌ఫుల్ కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ , రిషన్ సినిమాస్, మాన్‌సూన్ టేల్స్ సంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామా ఈ చిత్రానికి విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మకా , సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మాతలు. ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. పాపులర్ దర్శకుడు నటుడు గౌతమ్ వాసుదేవ మీనన్, ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రల్లో కనిపించబో తున్నారు. డిసెంబరు 25న ప్రపంచ వ్యాప్తంగా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను హైదరాబాద్‌లో జరిగిన ఓ భారీ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకుడు దేవ కట్టా విడుదల చేశారు. ఈసందర్భంగా దేవ కట్టా మాట్లాడుతూ ' ట్రైలర్



ఎంతోఎనర్జిటిక్,ఎంటర్‌టైనింగ్‌గా అనిపించింది. రమ్య ఈ సినిమాకు వన్ ఆఫ్ ద ప్రొడ్యూసర్ అవ్వడం హ్యాపీగా ఉంది. ఈ ప్రాజెక్ట్‌తో పాటు ఈ సినిమా హీరో ప్రణవ్ సరిగమప నుంచి తెలుసు. ఇదొక కొత్తరకమైన సినిమా. ఈ సినిమా చాలా కష్టపడి తీశారు. ట్రైలర్ చూడగానే సూపర్ థ్రిల్‌గా ఫీలయ్యాను. ఓ సూపర్‌హిట్ సినిమాకు. బ్లాక్‌బస్టర్ సినిమాకు కావాల్సిన ఆల్ ద ఎలిమెంట్స్ ఉన్నాయి. . పతంగ్ చూడగానే యూత్‌కు కావాల్సిన అన్ని రకాల ఎలిమెంట్స్ ఉన్నాయి. ఫ్రెండ్ షిప్ ఉంది. లవ్ ఉంది. గ్రేట్ మ్యూజికల్ ఎనర్జీ ఉంది. ఆర్టిస్టులు అందరూ ఎంతో ఎనర్జీతో కనిపిస్తున్నారు. ఈ సినిమా తప్పకుండా థియేటర్‌లో ఆడియన్స్ అలరిస్తుందనే నమ్మకం ఉంది. నిర్మాత నాని బండ్రెడ్డి గతంలో నేను ఆటోనగర్ సూర్య అప్పుడు హీరో ఎవరో తెలియనప్పుడు ఓ వాయిస్ టీజర్ వదిలాను. అది అప్‌లోడ్ చేశాను. దానికి మంచి స్పందన వచ్చింది.

## బాబీ సింహా కొత్త చిత్రం లాంచ్

బాబీ సింహా, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్‌గా మెహర్ యరమతి దర్శకత్వంలో ఓ కొత్త చిత్రం రూపొందుతోంది. యువ ప్రొడక్షన్స్ బ్యానర్ పై యువ కృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైయింది. ముహూర్తపు సన్నివేశానికి ఎస్కేఎన్ క్లాప్ కొట్టారు. వంశీ నందిపాటి కెమరా స్విచాన్ చేశారు. తనికెళ్ళ భరణి మేకర్స్ కి స్క్రిప్ట్ అందించారు. ఈ వేడుకలో సినిమా



యూనిట్ అందరూ పాల్గొన్నారు. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, సూర్య శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జి కృష్ణ దాస్ డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి సిద్ధార్థ సదాశివుని మ్యూజిక్. వివేక్ అన్నామలై ఆర్ట్ డైరెక్టర్. మూవీ లాంచింగ్ ఈవెంట్ లో నిర్మాత యువకృష్ణ.. డైరెక్టర్ మెహర్ నా స్నేహితుడు. సినిమా కోసం చాలా కథలు విన్నాను. అయితే మెహర్ ఈ కథ చెప్పిన వెంటనే నచ్చింది. అద్భుతమైన స్క్రిప్ట్. నటనకి చాలా మంచి స్కోప్ ఉన్న కథ, ఈ కథ వినగానే మొదట నాకు బాబీ సింహ గారే గుర్తొచ్చారు. ఆయన్ని సంప్రదిస్తే అప్పుడు ఆయన చాలా బిజీగా ఉన్నారు. కథ ఆయనకు చాలా నచ్చింది. వెంటనే చేద్దామని ఆయన చెప్పడం మాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. నిర్మాతగా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా, కథకు కావలసింది ప్రతిదీ సమకూర్చి ఒక అద్భుతమైన సినిమాతో మీ ముందుకు రాబోతున్నాం. హీరో బాబీ సింహ మాట్లాడుతూ.. వాల్తేరు వీరయ్య తర్వాత మళ్లీ మీ అందరిని కలవడం చాలా ఆనందంగా ఉంది. తెలుగులో హీరోగా ఒక సినిమా చేయాలనుకున్నప్పుడు చాలా కథలు విన్నాను. ఒక మంచి కథ కోసం ఎదురుచూస్తున్న సమయంలో యువ దగ్గర నుంచి కాల్ వచ్చింది స్క్రిప్ట్ విన్న తర్వాత చాలా నచ్చింది. ఒక యాక్టర్ ని ఛాలెంజ్ చేసే స్క్రిప్ట్ ఇది. నా కెరియర్ లో ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. ఇందులో తాత గారి క్యారెక్టర్ ఒకటి ఉంది. ఆ క్యారెక్టర్ భరిణి గారు చేస్తున్నారని తెలిసిన తర్వాత చాలా ఆనందంగా అనిపించింది. ఆయనతో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. హెబ్బా ఎక్సలెంట్ పెర్ఫార్మర్. తనతో వర్క్ చేయడం కూడా నాకు చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి టీం తో ఈ సినిమా చేస్తున్నాం. మా నిర్మాత యువ చాలా పాషన్ ఉన్న ప్రొడ్యూసర్. ఈ కథ విన్న తర్వాత ఛాలెంజింగ్ గా అనిపించింది. డిసెంబర్ 22 నుంచి వైజాగ్ లో షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాం. మీ అందరి బ్లెస్సింగ్స్ కోరుకుంటున్నాం. నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. బాబీ సింహా ప్రసిద్ధమైన నటుడు. చాలా అద్భుతమైన పాత్రలు చేస్తున్నారు. ఇప్పుడు హీరోగా వస్తున్నారు. సూర్య శ్రీనివాస్ తో కలిసి ఆల్రెడీ బ్రో సినిమా చేశాను. మెహర్ చాలా అద్భుతమైన కంటెంట్తో ఈ సినిమా తీసుకొస్తున్నాడు. ఈ సినిమా అద్భుతమైన సక్సెస్ సాధించి దర్శకుడు నిర్మాత సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. బాబీ సింహాకి ఇది చాలా చాలెంజింగ్ క్యారెక్టర్. హీరోగా కూడా అతను నిరూపించుకుంటాడని భావిస్తున్నాను.

## 'దేఖ్‌లేంగే సాలా' పాటతో పవన్ అభిమానుల ఆకలి తీర్చిన హరీష్ శంకర్



'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి తొలి గీతంగా 'దేఖ్‌లేంగే సాలా' విడుదలై శ్రోతలను ఉర్రుతలూగిస్తోంది. కేవలం 24 గంటల్లోనే 29.6 మిలియన్లకు పైగా వీక్షణలతో రికార్డులను బద్దలు కొట్టి సరికొత్త చరిత్ర సృష్టించింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించి, తక్షణ హిట్‌గా నిలిచింది. దేవి శ్రీ ప్రసాద్ సమకూర్చిన సంగీతం ఎంతో ఆకర్షణీయంగా ఉండి, సంగీత ప్రియుల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే, పవన్ కళ్యాణ్ కి సరిగ్గా సరిపోయేలా దినేష్ మాస్టర్ సమకూర్చిన నృత్యరీతులు కూడా భారీ ప్రశంసలను అందుకుంటున్నాయి. ఇక ప్రేరణాత్మకమైన, వాణిజ్య పరమైన అంశాల కలయికలో భాస్కరభట్ల రాసిన సాహిత్యం పాట విజయంలో కీలక పాత్ర పోషించింది. 'దేఖ్‌లేంగే సాలా' పాటతో పవర్ స్టార్ అభిమానులకు హరీష్ శంకర్ విందు:.. 'దేఖ్‌లేంగే సాలా' పాట ఇంతటి విజయం సాధించడానికి ప్రధాన కారణం దర్శకుడు హరీష్ శంకర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. సంగీతం విషయంలో ఆయనకు మంచి అభిరుచి ఉంది. హరీష్ శంకర్ గత చిత్రాలలోని పాటలు వింటే ఆ విషయం స్పష్టమవుతుంది. ముఖ్యంగా 'గబ్బర్ సింగ్' చిత్రంలోని పాటలు ఎంతటి ఆదరణ పొందాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. ఇప్పటికీ ఆ పాటలు మారుమోగుతూనే ఉంటాయి. పవన్ కళ్యాణ్ ని మళ్ళీ ఆ తరహా పాటలలో, ఆ తరహా నృత్యంతో చూడాలని కోరుకునే అభిమానులు ఎందరో ఉన్నారు. వారి కోరికను నెరవేర్చడానికి 'దేఖ్‌లేంగే సాలా' పాటకు శ్రీకారం చుట్టారు హరీష్ శంకర్. ఆయన కృషి ఫలితంగానే ఈ పాట అభిమానులకు విందు భోజనంలా మారి, ఇంతటి ఆదరణ పొందుతోంది.

## 'దండోరా' అద్భుతమైన అనుభూతితో బయటకు వస్తారు



వైవిధ్యమైన చిత్రం కలర్ ఫొటో, బ్లాక్ బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందించిన తాజా చిత్రం 'దండోరా'. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ సినిమాను మురళీకాంత్ తెరకెక్కించారు. ఈ చిత్రం డిసెంబర్ 25న భారీ ఎత్తున విడుదల కాబోతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా దర్శకుడు మురళీకాంత్ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన చిత్ర విశేషాలివే..

'దండోరా' కథ ఆలోచన ఎక్కడ, ఎలా మొదలైంది?

మాది మెదక్. నాకు ఓ మంచి సినిమాను తీయాలనే కోరిక ఉండేది. అమెరికాలో జాబ్ చేస్తుండేవాడిని. కానీ నాకు అది రొటీన్ లైఫ్ అని అనిపించింది. నేను అక్కడ కూడా ఎక్కువగా సినిమాలు చూస్తుండేవాడిని. అలా సినిమాల మీద ఇష్టంతో జీవితంలో రిస్క్ తీసుకుని ఇటు వైపు వచ్చాను. నా మెదడులో చాలా కథలు ఉన్నాయి. అయితే ప్రేమ కథల్ని నెరేట్ చేయడం చాలా కష్టం. అందుకే ఓ కాన్సెప్ట్, మూలాల్లోని కథ చెప్పాలని ఈ స్టోరీ అనుకున్నాను. పుస్తకాలు చదవడం ద్వారా ఎంతో మంది, ఎన్నో రకాల లైఫ్ స్టైల్స్ తెలుస్తాయి. సమాజంలోని అసమానతల మీద కథ చెప్పాలనే ఉద్దేశంతో 'దండోరా' తీశాను.


'దండోరా' కథ కోసం ఎలాంటి రీసెర్చ్ చేశారు?

చనిపోయిన వ్యక్తుల్ని పూడ్చేందుకు కమ్యూనిటీ వైజ్‌గా, రిలీజియస్ వైజ్‌గా కొంత మందికి భూమిని కేటాయిస్తారని నాకు అంతగా తెలీదు. నాకు ఎదురైన ఓ అనుభవంతో ఈ కథను రాసుకున్నాను. మలయాళంలో ఎక్కు వగా కాన్సెప్ట్ బేస్డ్ చిత్రాలు వస్తాయని అంటుంటారు. మన దగ్గర ఎందుకు రావు? అనే ఆలోచనల్లోంచి ఈ కథను రాసుకున్నాను.

'బలగం' కూడా చనిపోయిన వ్యక్తి చుట్టూ తిరుగుతుంది. 'దండోరా'తో పోలికలు ఏమైనా వస్తాయా?


'బలగం'లో వ్యక్తి చనిపోయిన తరువాత జరిగే పిండ ప్రధానం చుట్టూ తిరుగుతుంది. 'దండోరా' చిత్రంలో వ్యక్తి చనిపోయిన తరువాత నుంచి పూడ్చి పెట్టే వరకు జరుగుతుంది. క్రిమేషన్‌తో ఈ చిత్రం ఎండ్ కార్డ్ పడుతుంది. 'బలగం' కథకి, 'దండోరా'కి ఎలాంటి పోలికలు, స్ఫూర్తి గానీ లేదు. ఓ వ్యక్తిని ఎందుకు పూడ్చనివ్వడం లేదు? ఆ ఊరి సమస్య ఏంటి? సమస్యకు పరిష్కారం దొరికిందా? లేదా? అన్నదే కథ.

## "రాజా సాబ్" నుంచి బ్యూటిఫుల్ మెలొడీ



రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" నుంచి సెకండ్ సింగిల్ 'సహన సహన..' అప్డేట్ వచ్చేసింది. ఈ బ్యూటిఫుల్ మెలొడీ సాంగ్ ప్రోమోను రిలీజ్ చేశారు. 'సహన సహన..' ఫుల్ లిరికల్ సాంగ్‌ను ఈ నెల 17న సాయంత్రం 6.35 నిమిషాలకు రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'సహన సహన..' సాంగ్ లో ప్రభాస్ కలర్ ఫుల్ ట్రెడిషనల్ కాస్ట్యూమ్స్ తో అల్ట్రా స్టైలిష్ వైబ్ క్రియేట్ చేస్తున్నారు. ఈ సాంగ్ ను మ్యూజిక్ సెన్సేషన్ తమన్ తన కెరీర్ బెస్ట్ మెలొడీగా కంపోజ్ చేశారు. ప్రభాస్, నిధి అగర్వాల్ లపై చిత్రీకరించిన 'సహన సహన..' పాటలో స్టన్నింగ్ లొకేషన్స్ లో హైలైట్ గా నిలుస్తున్నాయి. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్"ను తెరకె క్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్.

## సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్‌గా "మిస్టీరియస్" - నిర్మాత జయ్ వల్లందాస్



రోహిత్ హీరోగా అబిద్ భూషణ్ పోలీస్ పాత్రలో నటించిన సినిమా "మిస్టీరియస్". రియా కపూర్ , మేఘనా రాజ్ పుత్ నటీనటులుగా మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో అశ్లీ క్రియేషన్స్ పై జయ్ వల్లందాస్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా మూవీ హైలైట్స్ ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో నిర్మాత జయ్ వల్లందాస్ తెలిపారు.

నిర్మాత జయ్ వల్లందాస్ మాట్లాడుతూ - మా "మిస్టీరియస్" సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. నేను యూఎస్‌లో ఉంటాను. సినిమా రంగం మీద ఆస క్తితో టాలీవుడ్ కు వచ్చాను. నా స్నేహితుడు మహి కోమటిరెడ్డిని దర్శకుడిని చేయాలనే సంకల్పంతో "మిస్టీరియస్" చిత్రాన్ని నిర్మించాను. ఈ మూవీ స్టోరీ మహి చెప్పిన వెంటనే నాకు బాగా నచ్చింది. తొలి ప్రయత్నంలో ఒక కథా బలమున్న మంచి సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను నిర్మించడం సంతృప్తిగా ఉంది. మా మూవీ టైటిల్ బాగుందనే రెస్పాన్స్ వస్తోంది. మా సినిమాను ఈ నెల 12నే రిలీజ్ చేయాల్సిఉంది. అయితే అఖండ 2 రిలీజ్ కారణంగా ఒక వారం ఆలస్యంగా ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. 150 థియేటర్స్‌కు పైగా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నాం.

- ఇన్నోవేటివ్ స్క్రీన్ ప్లే, సస్పెన్స్ ఎలిమెంట్స్ తో సినిమా సాగుతూ ప్రేక్షకుడిని ఆద్యంతం ఒక కొత్త అనుభూతికి లోను చేస్తుంది. సెన్సార్ నుంచి కూడా మా మూవీకి అభినందనలు దక్కాయి. ఒక డిఫరెంట్ సినిమా చేశారని వారు చెబుతూ..మా సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేశారు. సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. మూవీలోని ప్రతి పాత్ర అనుమానాస్పదంగా అనిపిస్తుంది. చివరలో ఈ సస్పెన్స్ మిస్టరీని ఆకట్టుకునేలా ముగించారు మా దర్శకుడు మహి కోమటిరెడ్డి. కాన్ఫ్లిక్ట్ లతో సాగే స్క్రీన్ ప్లేలో ఒక్కొక్కటిగా క్లూస్ ను వివరిస్తూ ఆద్యంతం మూవీ ఆసక్తికరంగా వెళుంది. స్క్రీన్ నుంచి మీరు చూపు తిప్పుకోలేరు. అంతగా ప్రేక్షకులు మూవీకి కనెక్ట్ అవుతారని చెప్పగలను. చివరి 20 నిమిషాలు ఏం జరుగుతుందా అనే ఉత్కంఠకు ఆడియెన్స్ లోనవుతారు.

## 'ఫంకీ'... వాలెంటైన్స్ వీకెండ్‌కు ఫుల్ ఫన్

వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శ కుడు కె.వి. అనుదీప్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'ఫంకీ'. ప్రేక్ష కులు ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుద లైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఒకరోజు ముందుగా థియేటర్లలో 'ఫంకీ' చిత్రం సందడి మొదలు కానుంది. అపరిమితమైన వినోదాన్ని అందించ నున్న ఈ సినిమాను 2026 ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తాజాగా చిత్ర బృందం ప్రకటించింది. తొలుత 'ఫంకీ' చిత్రాన్ని 2026 ఏప్రిల్‌లో విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. ఇప్పుడు విడుదల తేదీ ముందుకు జరగడంతో.. కాస్త ముందుగానే ప్రేక్షకులు ఈ వినోదాల విందుని ఆస్వాదించను న్నారు. నవ్వులు, గందరగోళం, స్వచ్ఛమైన వినో దానికి పేరుగాంచిన అద్భుతమైన కలయికలో ఫంకీ రూపొందుతోంది. దర్శకుడు కె.వి. అనుదీప్ తన శైలి కామెడీ విందుతో తిరిగి వచ్చారు. ఈసారి రెట్టింపు నవ్వులతో ప్రేక్షకు లను కడుపుబ్బా నవ్విం చడానికి సిద్ధమవుతు న్నారు. అనుదీప్ దర్శకత్వం అంటే వినోదం ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యే కంగా చెప్పాల్సిన అవసరంలేదు. 'జాతిరత్నాలు' సినిమాతో సం చలనాలు సృష్టించిన ఆయన.. మరో సారి విభి న్నమైన కథాంశం, కట్టిపడేసే హాస్యంతో ప్రేక్ష కుల మనసు దోచుకోనున్నారు.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com